తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శుక్రవారం, జులై 25, 2025 | సంపుటి-1 సంచిక-225 పేజీలు- 13

The Largest Readers Local Digital Daily




## శ్రావణం.. శుభప్రదం

- నేటి నుంచి శ్రావణ మాసం ప్రారంభం
- భక్తి శ్రద్ధలతో పూజలు,
- వ్రతాలకు సిద్ధమవుతున్న భక్తులు
- ఆధ్యాత్మిక చింతన, పూజలు, వ్రతాలకు అనుకూలం!
- శుభకార్యాలకు, ఆధ్యాత్మిక నియమాలకు ఉత్తమ సమయం!

4

హిందూ భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణ మాసం నేటి నుంచి ప్రారంభమౌతుంది చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి శ్రావణం అనే పేరు వచ్చిందని పండితులు చెబుతున్నారు. వర్షాకాలంలో వచ్చే ఈ మాసం ప్రకృతి సోయగాలను విరజిమ్ముతూ, చల్లటి వాతావరణంతో ఆధ్యాత్మిక సాధనలకు అనుకూలంగా ఉండటంతో భక్తులు శ్రద్ధగా పూజలు, వ్రతాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

పాపన్నపేట, (సిరి న్యూస్)



# డంప్ యార్డు యమ డేంజర్!

## కాలుష్యపు కోరల్లో పసల్వాది పరేషాన్ !!

- తడి, పొడి చెత్త వేరు చేయకుడా తరలింపు
- నిరుపయోగంగా సిగ్రిగేషన్ షెడ్
- దంపు యార్డ్ నుండి వెలువడుతున్న దుర్వాసన
- ఊర కుక్కలకు ఆవాసం
- పరిసర పొలాల్లో చేరుతున్న కలుషితనీరు
- రోగాల బారిన గ్రామస్తులు, రైతులు
- కలుషిత నీటితో పొలం పనులకు రామంటున్న కూలీలు
- కాలుష్య సమస్యలతో సతమతమవుతున్న గ్రామస్తులు
- డంప్ యార్డు వద్దని గ్రామస్తుల ఆందోళన

3

పాడిపంటలతో కళకళలాడిన పసల్వాది గ్రామం కంపు కోరల్లో కొట్టుమిట్టాడుతుంది...డంప్ యార్డు నుండి వెలువడుతున్న దుర్గంధం ఊపిరి తీసుకోనీయడం లేదు..దీంతో రోగాల భారిన గ్రామస్తులు పడుతుండగా... వ్యవసాయ పనులు చేయడానికి కూలీలు సైతం దూరమవుతున్నారు...ఓవైపు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, మరొకవైపు ఎమ్మెన్నార్ మెడికల్ కళాశాల, చుట్టూ వరి పొలాలు, పాడిపంటలతో సస్యశ్యామలంగా విరాజిల్లే గ్రామం నేడు డంపు యార్డు నుండి వెలువడుతున్న కలుషిత వ్యర్థాలతో పూర్తిగా కాలుష్యపు కోరల్లో చిక్కుకుంది. సంగారెడ్డి పట్టణానికి ప్రధాన సమస్య శాశ్వత డంపు యార్డు లేకపోవడంతో సంగారెడ్డి పట్టణంలో సేకరించిన తడి పొడి చెత్తలను పరిసర ప్రాంతమైన పసల్వాది గ్రామ శివారులో ఏర్పాటుచేసిన ఎన్విరాన్మెంటల్ సెగ్రిగేషన్ షెడ్ ప్రాంతంలో టన్నుల కొద్ది చెత్తను గుట్టలు గుట్టలుగా దంపు చేస్తున్నారు. అది నిండిపోయి ప్రస్తుత వర్షాకాలంలో పూర్తిగా తడిసి ముద్దయి దుర్వాసన, కుళ్ళిన పదార్థాలు పంట పొలాల్లోకి వచ్చి చేరుతున్నాయి...దీంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ డంప్ యార్డు మాకొద్దు అంటూ ఆందోళన చేపడుతున్నారు.

(సంగారెడ్డి ప్రతినిధి-సిరిన్యూస్)



## వైద్యులు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

- విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి
- సిద్దిపేట కలెక్టర్ హైమావతి

6

## పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి

- ఫైర్ అండ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించేలా చర్యలు
- జిల్లాలోని ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి పరచాలి
- సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కావొద్దు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- పరిశ్రమల, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష

2







## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

- ఉమ్మడి మెదక్ జిల్లాలో వ్యాప్తంగా సంబురాలు
- కేక్ కట్ చేసిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- కేటీఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన మెదక్ బీఆర్ ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి

లోపలి పేజీల్లో

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ ఎస్ నాయకులు కేటీఆర్ ను కలిసి పుష్పగుచ్ఛాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

# పరిశ్రమల ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలి



- ఫైర్ అండ్ సేఫ్టీ ప్రమాణాలు పాటించేలా చర్యలు
- జిల్లాలోని ఇండస్ట్రియల్ జోన్లను అభివృద్ధి పరచాలి
- సిగాచి లాంటి సంఘటనలు పునరావృతం కావొద్దు
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య
- పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (సిరి న్యూస్):** జిల్లాలో టీజీ ఐపాస్ ద్వారా పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించే లా అధికారులు చర్యలు తీసుకోవాలని, పరిశ్రమలలో భద్రత చర్యలకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. గురువారం కలెక్టరేట్లో పరిశ్రమల శాఖ ,టీజీ ఐపాస్ ఇండస్ట్రియల్ జోన్లు కార్మికుల సమస్య లు ఫైర్ సేఫ్టీ అంశాలపై పరిశ్రమల శాఖ, అగ్నిమాపక శాఖ, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీ క్ష నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డారు. జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు టీజీ ఐ పాస్ ద్వారా వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. ఇప్పటివరకు జిల్లాలో వచ్చిన దరఖాస్తులు ఇవ్వబడిన అనుమతులు క్లియరెన్స్ ప్రగతి పై కలెక్టర్ సమీక్ష జరిపారు. జిల్లా పరిధిలోని ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధిపై అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ పరిశ్రమలకు సంబంధించిన కార్మికుల సమస్యలు కార్మికుల హక్కులు కార్మికుల హక్కులు వేతన చట్టాల అమలుపై సుదీర్ఘంగా సమీక్షించారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలలో ఫైర్ అండ్ సేఫ్టీ ప్రమాణాలపై సంబంధిత శాఖల అధికారులు తనిఖీ చేసి నిబంధనల ప్రకారం ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాలుష్య నియంత్రణ పరిశ్రమల పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణపై కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి వేగవంతం కావాలంటే అనుమతులు జారీ ప్రక్రియ పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు భద్రతా చర్యలు తప్పనిసరి అని ఆ దిశగా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో సిగాచి పరిశ్రమలో జరిగిన లాంటి సంఘటన పునరావృతం కాకుండా అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో పరిశ్రమల క్లస్టర్లను గుర్తించి అత్యవసర పరిస్థితులలో భద్రతాచర్యలు చేపట్టి విధంగా ముందస్తు వివరాలు కలెక్టర్ అధికారులకు సూచించారు. అత్యవసర పరిస్థితులలో వేగంగా స్పందించేలా వేగంగా సహాయక చర్యలు చేపట్టేలా అవసరమైన అన్ని రకాల ఏర్పాటు చేయాలని పరిశ్రమలు అగ్నిమాపక శాఖ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులకు కలెక్టర్ సూచించారు.కార్మికులు పరిశ్రమల నిర్వాహకులు భద్రత నిబంధనలు అత్యవసర సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ప్రమాద నివారణ చర్యలపై స్పష్టమైన అవగాహన కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు త్వరితగతిన స్పందించేలా తగిన భద్రత లాజిస్టిక్స్ ను యోహాత్మకంగా పరిశ్రమల సముదాయాలలో ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ప్రమాదం సమయంలో వెంటనే స్పందిస్తే ప్రాణ నష్టం ఆస్తి నష్టం తగ్గించే అవకాశాలు ఉంటుందన్నారు. అడిషనల్ కలెక్టర్ మాధురి, డిప్యూటీ కమిషనర్ కార్మిక శాఖ రవీందర్ రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ తుల్జా నాయక్, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ పాల్గొన్నారు.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



హత్నూర, జూలై24, ( సిరి న్యూస్) తెలంగాణ కార్మిక వెల్ఫేర్ బోర్డ్ మాజీ చైర్మన్ ఉమన్న దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా హత్నూర మండల బిఆర్ఎస్, పార్టీ నాయకులతో కలిసి దౌల్తాబాద్ చౌరస్తా లో గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. హత్నూర మండల బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తల కలిసి కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ కి బిఆర్ఎస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ,బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల తరఫున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులందరూ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్మిక వెల్ఫేర్ బోర్డు చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ. కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కార్యకర్తలు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆ భగవంతుడు మరింతో మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలని అన్నారు. గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, ఐటి,పురపాలక సంఘం మంత్రిగా కేటీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. పలు శాఖల మంత్రిగా ఉండి ఆ పదవికి వన్నె తెచ్చారు. తెలంగాణను ప్రగతి పథంలో ముందుండి నడిపించారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాటం చేస్తూ ఉన్నాడు, ప్రభుత్వంతో ప్రజల కోసం పోరాటం చేస్తున్న కేటీఆర్ కి భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు.దౌల్తాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అజ్జు ఆధ్వర్యంలో గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా దౌల్తాబాద్ పట్టణంలో 50 నిరుపేద కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామచంద్రారెడ్డి, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు శివశంకరరావు, మాజీ ఎంపీపీ వావిలాల నరసింహులు, వీరేష్ గౌడ్, మాజీ సర్పంచులు మాయని శ్రీకాంత్, బాబు యాదవ్, కృష్ణ, రమేష్ నాయక్, జుట్టు నరసింహులు, అమరాద్రి జగదీష్, మాజీ ఎంపీటీసీలు ఆగమయ్య , మాజీ సర్పంచ్ లు నియోజకవర్గంలోని ,ఎంపీటీసీలు, మండల నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి

**నర్సాపూర్ జులై 24 (సిరి న్యూస్)** కేటీఆర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ భవన్ లో టిఆర్ఎస్ శ్రేణులు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో యువ నాయకులు వాకిటి శ్రీనివాస్ రెడ్డి చంద్రా గౌడ్ మన్సూర్ నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు ఉన్నారు



# డంప్ యార్డు యమ డేంజర్!



## కాలుష్యపు కోరల్లో పసల్వాది పరేషాన్...!!

- తడి, పొడి చెత్త వేరు చేయకుడా తరలింపు
- నిరుపయోగంగా సిగ్రిగేషన్ షెడ్
- డంపు యార్డ్ నుండి వెలువడుతున్న దుర్వాసన
- ఊర కుక్కలకు ఆవాసం
- పరిసర పొలాల్లో చేరుతున్న కలుషితనీరు
- రోగాల బారిన గ్రామస్తులు, రైతులు
- కలుషిత నీటితో పొలం పనులకు రామంటున్న కూలీలు
- కాలుష్య సమస్యలతో సతమతమవుతున్న గ్రామస్తులు
- డంప్ యార్డు వద్దని గ్రామస్తుల ఆందోళన



### ఊర కుక్కలకు ఆవాసాలు...

డంప్ యార్డు ఊర కుక్కలకు ఆవాసంగా మారింది. సంగారెడ్డి పట్టణానికి 6 కిలోమీటర్ల దూరంలో పసల్వాది గ్రామంలో ఉన్న భూములలో డంపింగ్ యార్డ్ కోసం కేటాయించిన సెగ్రిగేషన్ షెడ్డు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. దీంతో సేకరించిన తడి పొడి చెత్తతో నిండిపోయి, దుర్గంధము వెదజల్లుతూ అందులో ఉండే తడి ఆహార పదార్థాల కోసం ఊర కుక్కలు చేరి ఆవాసంగా మార్చుకున్నాయి. అక్కడి వచ్చే సిబ్బంది, ఇతర వ్యక్తులపై, అలాగే గ్రామంలోని గొర్రెలను, మేకలపై దాడి చేయడం జరుగుతుంది.

(సంగారెడ్డి ప్రతినిధి - సిరిన్యూస్) పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన సంగారెడ్డి పట్టణానికి చెత్త సమస్య తీరడం లేదు. మున్సిపల్ అధికారులు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోకపోగా చెత్త సేకరణలో తడి పొడి చెత్తలను వేరువేరుగా సేకరించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. సంగారెడ్డి పట్టణంలోని చెత్తను సేకరణ ప్రక్రియ ఇతర వ్యక్తులకు ఇవ్వడంతో దానికి కొంత రుసుము చెల్లించాలని నిబంధనలు పెట్టడంతో ఎక్కువ శాతం మంది చెత్తను చెత్త బండ్లలో వేయడానికి నిరాకరిస్తున్నారు. సంగారెడ్డి పట్టణంలో ఎక్కువ శాతం ప్రజలు ఎవరూ లేని సమయాలలో ఉదయం రాత్రి వేళల్లో ఇంట్లోని చెత్తను వీధిలో తెచ్చి గుట్టుచప్పుడు కాకుండా వేసి
వెళ్తున్నారు. అట్టి చెత్తను మున్సిపాలిటీ అధికారులు తీసుకొచ్చి పసల్వాదిలో ఉన్న ఎన్విరాన్మెంటల్ సెక్రిగేషన్ షెడ్డులో వేయడంతో నిండిపోయి నేటి వర్షాలకు కుళ్ళి నా వ్యర్థాలుగా మారి పరిసర ప్రాంతాలన్నీ భూమి, వాయు, నీటి కాలుష్యంతో నిండి ఆ పరిసరాల్లో నివసించే గ్రామస్తులకు, దుర్గంధం, కలుషిత నీరు, కలుషత గాలి పీల్చడం వలన ఆరోగ్య సమస్యలతో గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

### బల్దియా నిర్లక్ష్యానికి పరాకాష్ట...

పట్టింపులేని ధోరణితో ఫసల్వాది లోని గ్రామ ప్రజలు అనేక కాలుష్య, ఆరోగ్య ఎదుర్కొంటున్నారు. జిల్లాకేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో నిత్యం చెత్తను సేకరిస్తున్నారు. అయితే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించాల్సి ఉండగా ఎవరూ పట్టించుకోవడం లేదు. అయితే ప్రజలకు తడి, పొడి చెత్త వినియోగంపై అవగాహన కల్పించకపోవడంతో మహిళలు వేరు చేయడం లేదు. ఇది ఇబ్బందికరంగా మారింది. వాస్తవానికి తడి చెత్తను ఎరువుగా తయారు చేసే అవకాశం ఉంది. ఫలితంగా బల్దియాకు ఆదాయం కూడా వస్తుంది. మున్సిపల్ అధికారులు, పర్యావరణ అధికారులు ఈ విధానాన్ని పట్టించుకోవడం లేదు. సంగారెడ్డి పట్టణాన్ని ఆనుకొని ఉన్న పసల్వాది గ్రామంలో మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన సెగ్రిగేషన్ షెడ్ రూ.లక్షలు వెచ్చించి తడి, పొడి చెత్తను వేర్వేరుగా చేసేందుకు షెడ్డును నిర్మించారు. వారు నిత్యం తడి, పొడి చెత్తను వేరు చేసి పొడి చెత్తను విక్రయించాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఆ సిగ్రిగేషన్ షెడ్డు పూర్తిగా సేకరించిన చెత్తతో నిండిపోయి, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే యంత్రాలు సైతం వృథాగానే ఉంటోంది. సంగారెడ్డి పట్టణంలోని వివిధ వార్డుల నుంచి సేకరించిన చెత్తను కార్మికులు డంపింగ్ యార్డులోనే పడేస్తున్నారు. ఫలితంగా ఎరువుల తయారీ కోసం నిర్మించిన షెడ్లు కూడా వృథాగానే ఉంటున్నాయి. వీటిపై బల్దియా అధికారులు దృష్టి సారించకపోవడంతో ఆదాయానికి భారీగానే గండిపడుతోంది.





### రోగాల భారిన గ్రామస్తులు...

ఫసల్వాది గ్రామాన్ని ఆనుకొని ఉన్న డంప్ యార్డు నుండి వెలువడుతున్న కలుషితమైన నీటి వ్యర్థాలు, దుర్గంధము రావడంతో గ్రామంలో పలువురు రోగాల భారిన పడుతున్నారు. నిలువ ఉంచిన చెత్తను వెంటనే తొలగించాలని, ఈ డంప్ యార్డు వల్ల గ్రామంలో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు అనారోగ్యం పాలవుతున్నారని, పరిసర ప్రాంతాలలో ఉన్న వ్యవసాయ పంట పొలాలలో మురికి నీరు, కుళ్ళిన వ్యర్థాలు చేరి పంట నష్టంతో పాటు ఆ నీటిని తాకిన రైతులకు చర్మ సమస్యలు వస్తున్నాయని వాపోయారు. పంట భూములన్నీ వ్యవసాయ యోగ్యానికి నోచుకోవడం లేదని, పంటలు పండక, ఆరోగ్యం సరిగా లేక గ్రామస్తులంతా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

### పనులకు రాని వ్యవసాయ కూలీలు

వర్షాకాలం కావడం పసల్వాదిలో ఏర్పాటు చేసిన ఎన్విరాన్మెంటల్ సెగ్రిగేషన్ షెడ్లో సేకరించిన తడి పొడి చెత్త వ్యర్థాలతో నిండిపోయి దుర్గందాన్ని వెదజల్లుతుంది. వర్షానికి తడిసి ముద్దయి అందులో నుండి వచ్చే వ్యర్థాల నీరు పరిసరాల్లో ఉన్నటువంటి వ్యవసాయ పొలాల్లోకి పంట పొలాల్లోకి వ్యాపించడంతో పరిసర పొలాల్లో పని చేస్తున్న కూలీలకు వ్యవసాయదారులకు రైతులకు ఆ నీటిలో పనిచేస్తున్న సమయంలో చర్మ సంబంధ వ్యాధులు రావడంతో పనులు చేయడానికి కూలీలు సైతం రావడంలేదని రైతులు తెలియజేశారు.

### వెల్లువెత్తుతున్న నిరసనలు...

డంపింగ్ యార్డు నుంచి వచ్చే కాలుష్య వ్యర్థాలు పొలాల్లోకి వస్తున్నాయని డంపింగ్ యార్డు వద్దంటూ ఫసల్ వాదీ గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. గురువారం సంగారెడ్డి మండల పరిధిలోని ఫసల్ వాదీ గ్రామంలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డులో చెత్త వేసేందుకు వెళ్లిన ఆటోలను గ్రామస్తులు అడ్డుకున్నారు. సంగారెడ్డి పట్టణం నుంచి చెత్త మా గ్రామంలో వద్దంటూ డిమాండ్ చేశారు. డంపింగ్ యార్డులో చెత్తను రీ సైక్లింగ్ చేస్తామన్నారు. కానీ ఇంతవరకు చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ సంగారెడ్డి నర్సాపూర్ రోడ్డుపై బైఠాయించారు. విషయం తెలుసుకున్న సంగారెడ్డి రూరల్ పోలీసులు పసల్ వాదీ వద్దకు చేరుకుని ఆందోళన కారులతో మాట్లాడారు. అనంతరం సంగారెడ్డి మున్సిపల్ కమిషనర్ ఫసల్ వాదీ వద్దకు రాగా మాకు మీ చెత్త వదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చెత్తను రీ సైక్లింగ్ చేయకుండా కుప్పలుగా వేయడం వల్ల పెద్దఎత్తున దుర్గందం వస్తుందన్నారు. అదే విధంగా చెత్త నుంచి వస్తున్న నీరు పొలాల్లోకి వస్తుందంటూ దీని వల్ల ఆరోగ్యాలు పాడై పోతున్నాయన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రెండు నెలల సమయంలో చెత్తను వాసన రాకుండా పూర్తిగా రీ సైక్లింగ్ చేస్తామని హామీ ఇచ్చి సముదాయించారు. దీంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

# శ్రావణం.. శుభప్రదం

- నేటి నుంచి శ్రావణ మాసం ప్రారంభం
- భక్తి శ్రద్ధలతో పూజలు,
- వ్రతాలకు సిద్ధమవుతున్న భక్తులు
- ఆధ్యాత్మిక చింతన, పూజలు, వ్రతాలకు అనుకూలం!
- శుభకార్యాలకు, ఆధ్యాత్మిక నియమాలకు ఉత్తమ సమయం!

**పాపన్నపేట జూలై 24 (సిరి న్యూస్)**
**హిందూ భక్తులు ఎంతో పవిత్రంగా భావించే శ్రావణ మాసం నేటి నుంచి ప్రారంభమౌతుంది చంద్రుడు శ్రవణా నక్షత్రంలో సంచరించడం వల్ల ఈ మాసానికి శ్రావణం అనే పేరు వచ్చిందని పండితులు చెబుతున్నారు. వర్షాకాలంలో వచ్చే ఈ మాసం ప్రకృతి సోయగాలను విరజిమ్ముతూ, చల్లటి వాతావరణంతో ఆధ్యాత్మిక సాధనలకు అనుకూలంగా ఉండటంతో భక్తులు శ్రద్ధగా పూజలు, వ్రతాలు చేసేందుకు సిద్ధమవుతున్నారు.**



## ఆధ్యాత్మిక నియమాలు, పద్ధతులు

శ్రావణ మాసంలో భక్తులు తమ ఇంద్రియాలను నియంత్రించుకొని, పవిత్రమైన జీవనం గడపడానికి ప్రయత్నిస్తారు. ఈ మాసంలో మాంసాహారం, మద్యపానం వంటివి త్యజించి, ఉల్లి, వెల్లుల్లి వంటి తామస గుణాలను పెంచే ఆహార పదార్థాలను కూడా చాలా మంది దూరం పెడతారు. శివునికి పసుపు, కుంకుమతో కాకుండా బిల్వ పత్రాలతో పూజ చేయడం ఆచారం. ఈ నియమాలను పాటించడం ద్వారా ఆధ్యాత్మిక వృద్ధిని సాధించవచ్చని భక్తులు నమ్ముతారు. శ్రావణ మాసం ప్రారంభం కావడంతో దేవాలయాలు, ఇళ్లలో ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. ఈ మాసమంతా భక్తి భావంతో గడిపి, దైవానుగ్రహాన్ని పొందుతారు

## శ్రావణ మాసం ప్రాముఖ్యత, విశిష్టత

- హిందూ సంప్రదాయంలో శ్రావణ మాసానికి అత్యంత ప్రాముఖ్యత ఉంది. ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు విశేషమైన ఫలితాలను ఇస్తాయని ప్రగాఢ నమ్మకం.
- శ్రీమహావిష్ణువుకు, ఆయన దేవేరి శ్రీమహాలక్ష్మికి ఈ మాసం అత్యంత ప్రీతికరమైనది. ఈ మాసంలో లక్ష్మీదేవిని, విష్ణుమూర్తిని పూజిస్తే ఐశ్వర్యం, సుఖసంతోషాలు, సౌభాగ్యం లభిస్తాయని విశ్వసిస్తారు.
- మహిళలు ఆచరించే వ్రతాల్లో ఎక్కువ భాగం ఈ మాసంలోనే ఉంటాయి. అందుకే దీన్ని వ్రతాల మాసం అని, సౌభాగ్యాన్ని అందించే మాసం అని కూడా పిలుస్తారు.
- శుభకార్యాలకు అనుకూలం వివాహాలు, గృహ ప్రవేశాలు, కొత్త వ్యాపారాల ప్రారంభం వంటి శుభ కార్యాలకు శ్రావణ మాసం అత్యంత అనుకూలమైనదిగా భావిస్తారు.
- శ్రావణ మాసం శివపూజకు కూడా ఎంతో విశిష్టమైనది. ఈ మాసంలో వచ్చే సోమవారాలు (శ్రావణ సోమవారాలు) శివునికి అత్యంత ప్రీతికరమైనవి. ఈ రోజుల్లో ఉపవాసం ఉండి శివునికి రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు చేస్తే పాపాలు తొలగిపోతాయని నమ్మకం.

## శ్రావణ మాసంలో పండుగలు, వ్రతాలు

- ఈ మాసంలో అనేక ముఖ్యమైన పండుగలు, వ్రతాలు పూజలు చేస్తారు
- వరలక్ష్మీ వ్రతం, శ్రావణ పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తారు. సకల ఐశ్వర్యాలు, దీర్ఘ
- సౌమాంగల్యం కలగాలని కోరుకుంటూ మహిళలు లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తారు.
- మంగళ గౌరీ వ్రతం, శ్రావణ మాసంలో వచ్చే మంగళవారాల్లో మంగళ గౌరీ వ్రతం ఆచరిస్తారు. కొత్తగా పెళ్లైన మహిళలు తమ మాంగళ్యం కలకాలం నిలవాలని కోరుతూ గౌరీదేవిని పూజిస్తారు.
- శ్రావణ శుద్ధ చవితి నాడు నాగ చతుర్థి, పంచమి నాడు నాగ పంచమి జరుపుకుంటారు. నాగదేవతలను పూజిస్తారు.
- జంధ్యాల పౌర్ణమి శ్రావణ పౌర్ణమి నాడు రాఖీ పౌర్ణమి మరియు జంధ్యాల పౌర్ణమి వస్తాయి. ఈ రోజున సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టి వారి దీర్ఘాయుష్షు, శ్రేయస్సు కోరుకుంటారు. ఉపనయనం చేసుకున్నవారు కొత్త యజ్ఞోపవీతం ధరిస్తారు.
- శ్రావణ బహుళ అష్టమి నాడు శ్రీకృష్ణ పరమాత్మ జన్మదినాన్ని కృష్ణాష్టమిగా జరుపుకుంటారు. ఈ రోజున ఉపవాసం ఉండి కృష్ణుడిని పూజిస్తారు

---







# నేటి నుండి బొంతపల్లి
# శ్రీ వీరభద్ర స్వామి శ్రావణమాస ఉత్సవాలు

- భక్తుల రాకకు ఏర్పాట్లు: ఈవో శశిధర్
- ఇబ్బందులు కలగకుండా చర్యలు : ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి



(సిరి న్యూస్, గుమ్మడిదల) శైవ క్షేత్రం గా పేరు గాంచిన గుమ్మడిదల పురపాలక సంఘంలోని బొంతపల్లిలో వెలసిన ఉగ్ర పుత్రుడు అగ్నిపుత్రుడుగా పేరుందిన శ్రీ భద్రకాళి సహిత వీరభద్రస్వామి వారి శ్రావణ మాస ఉత్సవాలు ఈనెల 24 నుండి ప్రారంభమవుతున్నాయి. నెలరోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. ఈ పుణ్యక్షేత్రంలో ప్రతి సంవత్సరము భక్తులు బ్రహ్మోత్సవాలతోపాటు శ్రావణమాస ఉత్సవాలను జరుపుకుంటారు. నెల రోజులపాటు ఆలయంలో భక్తుల తాకిడి ఉంటుంది. ఈ ఉత్సవాలకు రాష్ట్ర ప్రజలే కాకుండా పొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, కర్ణాటక నుండి భక్తులు స్వామివారిని దర్శించుకుంటారు. శ్రావణమాసంలో ఎక్కువగా చివరి సోమ, శుక్రవారం లో భక్తులు భారీ సంఖ్యలో రావడంతో ఆలయం కిటకిటలాడుతుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపా పాత్రులు కావాలని ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ గుప్తా తెలిపారు.

## శ్రీ వీరభద్ర స్వామి శ్రావణమాస ఉత్సవాలు

ఈనెల 25వ తేదీ నుండి ఆగస్టు 23 వరకు నెల రోజులపాటు ఉత్సవాలు ఆలయంలో ప్రతిరోజు ప్రత్యేక పూజలను జరుపుతారని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. 24వ తేదీ నాడు మధ్యాహ్నము అవభృత స్నానము ఉంటుందని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు పూజలు జరుగుతాయని తెలిపారు. ఉదయం బిందెతీర్థం, ఏడు గంటల నుండి 12 గంటల వరకు భక్తులచే పూజా కార్యక్రమాలు, 12 గంటల నుంచి ఒంటిగంట వరకు అన్న పూజలు, ఒంటిగంట నుంచి రెండు గంటల వరకు గణపతి పూజ, రుత్విక్కరణ, లక్ష్మపత్రి పూజ, తీర్థ ప్రసాద వినియోగం, ఐదు గంటల నుండి 6 గంటల వరకు నిత్య కళ్యాణం, సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల వరకు భక్తులచే పూజా కార్యక్రమాలు ప్రతి దినం ఇదే విధంగా జరుగుతాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## భక్తులకు ఇబ్బందులుగా కలుగకుండా చర్యలు: ఆలయ చైర్మన్

శ్రావణమాసం సందర్భంగా ఆలయ దర్శనం వచ్చి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి తెలిపారు. తన చాంబర్ లో సిరి న్యూస్ ప్రతినిధితో మాట్లాడుతూ ప్రతి ఏటా ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్నందున వారికి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆలయ ధర్మకర్తలు, సిబ్బంది, అర్చకులు, గ్రామ ప్రజలు, భక్తుల ప్రోత్సాహంతో ఆలయం మరింత అభివృద్ధిలోకి తీసుకుపోతామని తెలిపారు.








# మెదక్‌లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

- **కేక్ కట్ చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి**
- **సంబరాలు చేసుకున్న కార్యకర్తలు**

**మెదక్ కలెక్టరేట్ జులై 24 (సిరి న్యూస్)** మెదక్ జిల్లా కేంద్రంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తల నడుమ కేకు కట్ చేసి కేటీఆర్ కు మెదక్ జిల్లా,బిఆర్ఎస్ కుటుంబ సభ్యుల తరపున జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులందరూ కేకును కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కేటీఆర్ జన్మదిన వేడుకలు పార్టీ నాయకుల కార్యకర్తలు మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించారు. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇచ్చి గట్టిగా పోరాడే శక్తిని ఇవ్వాలని అన్నారు. గత 10 సంవత్సరాల్లో బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పంచాయతీ రాజ్, ఐటి,పురపాలక సంఘం మంత్రిగా కేటీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేశారని గుర్తు చేశారు. పలు శాఖలకు మంత్రిగా ఉండి తెలంగాణ ను ప్రగతి పథంలో ముందుండి నడిపిస్తూ, ఆ పదవి కే వన్నె తెచ్చారని కొనియాడారు. తెలంగాణ ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న కేటీఆర్ కు భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రానికి మరెన్నో సేవలు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆరేళ్ల మల్లికార్జున్ గౌడ్,బట్టి జగపతి, పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి ,పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు,మాజీ కౌన్సిలర్లు జయరాజ్, కండెల సాయిలు.ఆర్ కె శ్రీనివాస్, మాయ మల్లేశం, రబ్బిన్ దివాకర్,చంద్రకళ, విజయలక్ష్మి, న్యాయవాది జీవన్రావు,మెదక్, హవెలిఘనపూర్, శంకరంపేట ఆర్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజ గౌడ్,సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, పట్లోరి.రాజు, గడ్డమిది కృష్ణ గౌడ్,మెదక్ మండల రైతు బంధు మాజీ అధ్యక్షులు కిష్టయ్య,జూభేర్ అహ్మద్,లింగారెడ్డి,చింతల నర్సింలు, శ్రీశైలం,కిరణ్ నియోజకవర్గంలోని మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, పట్టణ, మండల నాయకులు కార్యకర్తలు,తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**మెదక్ కలెక్టరేట్ జులై 24 (సిరి న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారిని గురువారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలసి పుష్ప గుచ్ఛం ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే, యం.పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి. సుభాష్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ, ఉపాధ్యక్షురాలు యం.లావణ్య రెడ్డి,మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ వీరితో పాటు న్యాయవాది జీవన్ రావు,మాజీ కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్,శంకరంపేట ఆర్ మండలపార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు నాయకులు జుబెర్ అహ్మద్,ఫాజిల్, ఫరూక్,అహ్మద్ తదితరులు కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.





# పటాన్‌చెరులో కేటీఆర్

- **నల్ల బాలు కుటుంబానికి పరమార్శ**
- **నల్ల బాలుతో కలసి భోజనం చేసిన కేటీఆర్**

**పటాన్ చెరు, జూలై 24, (సిరి న్యూస్):** పటాన్‌చెరు మండలం ఇంద్రేశం గ్రామం లో ఇటీవల ప్రభు త్వ వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్ట్ ను వ్యక్తీకరణ చేసిన కారణంగా అక్రమంగా అరెస్టైన సోషల్ మీడియా యాక్టివిస్ట్ నల్ల బాలు అలియాస్ శశిధర్ గౌడ్ నివాసాన్ని ఈ రోజు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే. తారక రామారావు (కేటీఆర్) సంద ర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు పటాన్ చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి కూడా పాల్గొ న్నారు. అనంతరం నల్లబాలు కుటుం బ సభ్యులతో కలిసి కేటీఆర్ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీతో ఉంటుంది... ఉంది... అండగా నిలుస్తుంది" అని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చా రు. తరువాత గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా మాధా రం గ్రామంలో చేపట్టబోయే శ్రీ పంచ ముఖి హనుమాన్ విగ్రహానికి రూ.1,11,000 విరాళాన్ని ఆదర్శ్ రెడ్డి కేటీ ఆర్ సమక్షంలో స్వయంగా ఆలయ కమిటీకి అందజేశారు. అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, పటాన్‌చెరు మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్, జిన్నారం మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి, సి జి ఆర్ ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకు లు గోవర్ధన్ రెడ్డి,



బీఆర్ఎస్ నాయకు లు జిన్నారం వెంకటేష్ గౌడ్, రామచంద్రపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య తదితర నాయకు లు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు. తిరిగి వెళ్లే సమయం లో కొందరు మహిళా కార్యకర్తలు కేక్ కట్ చేయించారు. అయితే కార్యకర్తలు ఒకే సారి తోసుకు రావడం తో కేకు కింద పడి బురద పాలైంది.





**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (సిరి న్యూస్):** సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు జరిగాయి. కేటీఆర్ జన్మదిన సందర్భంగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరిన్ని జరుపుకొని రాష్ట్రానికి మరిన్ని సేవలు చేయాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం మాజీ సి డి సి చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, డా.శ్రీహరి, చింత గోపాల్, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, పాండురంగం, మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడి, విఠల్, ఆంజనేయులు, వీరేశం, గోవర్ధన్ రెడ్డి, రషీద్, మజీద్, శ్రవణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు , పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైద్యులు విధులు సక్రమంగా నిర్వర్తించాలి

- విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు
- పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్లు
- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- భూభారతి దరఖాస్తులను పరిష్కరించాలి
- సిద్దిపేట కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి,జూలై 24 (సిరి న్యూస్)** విధుల్లో వైద్యాధికారులు అలసత్వం వహించకుండా తన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని, ప్రజలకు సేవ చేసేందుకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు. గురువారం నంగునూరు మండలంలోని పలు కార్యాలయాలను జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల కేంద్రంలోనీ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి,రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓపి, అడ్మిషన్ రిజిస్టర్లు వెరిఫై చేసి అనుమతి లేనిదే సెలవు మంజూరు చేయవద్దని ఆదేశించారు. డ్యూటీ డాక్టర్ రిజిస్టర్ లో సంతకం చేసి ఆసుపత్రిలో లేనందున అసహనం వ్యక్తం చేసి,రిజిస్టర్ లో కంప్లైంట్ రాయగా కలెక్టర్ సమాచారం తెలీగానే వెంటనే విచ్చేసిన డాక్టర్ నీ డ్యూటీ సమయం లో ఆసుపత్రి వదిలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డాక్టర్,నర్సులు సిబ్బంది డిప్యూటేషన్ లేదా అత్యవసర విధులలో వెళితే ఆర్డర్ కాపీనీ ఆసుపత్రి లో తప్పనిసరిగా ఉంచాలని,డైట్ ఛార్జర్స్ ఏ విధంగా ఇస్తున్నారనీ ఆరా తీశారు. ఆయుష్ రూమ్ లకు తాళం వేసినందున అసహనం వ్యక్తం చేశారు. ఆయుష్ డాక్టర్ రెగ్యులర్ గా రావాలని రాష్ట్ర ఆయుష్ డైరెక్టర్ కి ఫోన్ ద్వారా తెలిపారు. సీజనల్ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడిసిన్ అందుబాటులో ఉంచుకోవాలని,కాలం చెల్లిన వాహనాలు వెంటనే తీసేయాలని సిబ్బందికి తెలిపారు. తహసిల్దార్, ఎంపీడీవో లు తరుచు ఆసుపత్రి నీ పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇళ్లు 50 మంజూరుకు 39 గ్రౌండింగ్ అయ్యాయనీ అధికారులు కలెక్టర్ కి తెలిపారు. మిగతా ఇల్లు సైతం తప్పనిసరిగా గ్రౌండింగ్ అయ్యేలా పని చెయ్యాలని ఆదేశించారు. ఇందిరమ్మ లబ్ధిదారులైన జెట్టి చైతన్య ఇంటిని పరిశీలించి వేగంగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకుంటే అంతే వేగంగా మీ అకౌంట్ లో నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందికి తెలిపారు. మధ్యాహ్న భోజనం ను పరిశీలించి మెనూ పాటించకుండా ఉన్నందున అసహనం వ్యక్తం చేశారు. డైలీ మెనూ తప్పనిసరిగా పాటించాలని,విజిటర్ రిజిస్టర్ లో కంప్లైంట్ రాసి డిఈఓ కీ



పంపించాలని ఎంపిడిఓ కీ తెలిపారు. అటెండెన్స్ రిజిస్టర్, మధ్యాహ్నం భోజనం రిజిస్టర్ చేసి వెరిఫై చేశారు. పాఠశాల ప్రాంగణంలో ప్రహరీ గోడ లేనందున పలువురు మైదానం లో వాహనాలు పార్కింగ్ చేస్తున్నారని ప్రిన్సిపల్ తెలపగా వారిని వెంటనే పాఠశాల ప్రాంగణం నుండి తీయించాలని పెడితే ఫైన్ విధించాలని తాసిల్దార్ నీ ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్న భోజన ప్రక్రియను పరిశీలించారు. ఆలుగడ్డ కూర, భగార అన్నం వండినట్లు సిబ్బంది తెలిపారు. ఆవరణ మొత్తం కలియ తిరిగి కంప్యూటర్ ల్యాబ్ ను పరిశీలించి పిల్లలకు సెషన్ ల వారిగా కంప్యూటర్ బేసిక్స్ నేర్పించాలన్నారు. పదవ తరగతి గదిలలో కి వెళ్ళి విద్యార్థులతో మాట్లాడుతూ, సబ్జెక్ట్ ఏదైనా గాని కాన్సెప్ట్ అర్థం చేసుకోవాలని,బాగా చదువుకోవాలని సూచించారు. బయాలజీ తరగతి లో శ్వాస క్రియా సంబంధించిన అంశం గూర్చి విద్యార్థులకు బోధించారు. రోజు యోగ లో శ్వాస మీద ధ్యాస పెడితే నిత్య జీవితంలో ఆరోగ్యంగా ఉంటారని జ్ఞాపక శక్తి బాగా పెరుగుతుందని తెలిపారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో భూభారతి చట్టంలో వచ్చిన దరఖాస్తులను ఎన్ని పరిష్కరించారు అనే విషయాలను ఆరా తీశారు. ఆన్లైన్ చేసిన ప్రతి దరఖాస్తు పరిష్కరించేది వేగంగా చర్యలు తీసుకోవాలని తహసిల్దార్ని ఆదేశించారు.

## చేనేత కార్మికులకు
# చేయూత

- జిల్లా కలెక్టర్ హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి,జూలై 24 (సిరి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు చేయూత అందించాలని,బ్యాంక్ రుణమాఫీ చేయడంలో భాగంగా జిల్లాలో మొత్తం రూ .ఐదు లక్షలు ఏడుగురు చేనేత కార్మికులకులు రుణమాఫీకి ఎంపిక అయ్యారని జిల్లా కలెక్టర్ హైమావతి తెలిపారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా చేనేత జౌళి శాఖ అధికారి సాగర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి గణేష్ రామ్, ఎల్ డి ఎం హరిబాబు, నాబార్డు డిడియం నిఖిల్, డిసిసిబి బ్యాంక్ ఎండీ విశ్వేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.





## నిరాశ్రయుల ఆశ్రమం
# అందరికీ ఆదర్శం

- జిల్లా అడిషనల్ కలెక్టర్ గరీమ అగర్వాల్

సిద్దిపేట రూరల్,జూలై 24 (సిరి న్యూస్) పట్టణంలోని నిరాశ్రయుల ఆశ్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ గరీమగర్వాల్ అన్నారు. గురువారం మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్,అధికారులతో కలిసి పట్టణ నిరాశ్రయుల ఆశ్రమం నిర్వహణను పరిశీలించారు. ఆశ్రమంలో ఉన్నటువంటి నిరాశ్రయుల పేర్లు, వారి నివాస ప్రాంత వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ మీరు ఉన్న రోజులలో ఉదయం, మధ్యాహ్నం, రాత్రి వేళలో ఎలాంటి భోజనం పెడుతున్నారు,అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్ లో నమోదు చేసినటువంటి వివరాలను పరిశీలించి రిజిస్టర్ లో ఉన్న పేర్లను చదివి వారు అక్కడ ఉన్నారా లేరా అని తనిఖీ చేశారు. పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రాంతాలలో పట్టణ నిరాశ్రయుల ఆశ్రమం గురించి తెలిసేలా ప్రచార బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు ఏదైనా అనారోగ్య సమస్యలు వచ్చినట్లయితే వారిని వెంటనే దగ్గరలోని ప్రభుత్వం ఆస్పత్రిలో చూపించాలన్నారు. ఆశ్రమంలో ఉన్నటువంటి శౌచాలయాలను పరిశీలించారు. శౌచాలయాలను ప్రతిరోజు శుభ్రం చేయించాలన్నారు. శౌచాలయానికి ఉన్నటువంటి డోర్ సరిగా లేకపోవడం గమనించి వెంటనే మరమత్తు చేయించాలని ఆదేశించారు. ఇక్కడ ఎంతమంది ఉద్యోగులు ఉన్నారు, ఎవరెవరు,ఏమేమి విధులు నిర్వహిస్తారని వారి రిజిస్టర్లు తనిఖీ చేశారు.ఆశ్రమంలో ఉన్నటువంటి వృద్ధులకు, నిరాశ్రయులకు పండ్లను పంపిణీ చేయడం జరిగింది. ఆశ్రమంలో ఉన్న సమయంలో వినోదం కోసం వారు అడిగిన ఆట వస్తువులు తెప్పించాలని అంతేకాకుండా ఆశ్రమంలో టీవీ ఒక్క నిమి ఏర్పాటు చేయాలన్నారు.

# డ్రైనేజీ సమస్య పరిష్కారం

- సిరి కథనానికి స్పందించిన అధికారులు
- మురికి కాలువలో శుభ్రం చేసిన మున్సిపల్ సిబ్బంది
- పిచ్చిమొక్కలు, గడ్డి తొలగింపు

**సిద్దిపేట రూరల్,జూలై 24 (సిరి న్యూస్)** ఈనెల 18న సిరి పత్రికలో వచ్చిన మురికి కాలువకు మరమ్మత్తు శీర్షికకు స్పందన వచ్చింది. సంబంధిత వివరాలు ఇలా ఉన్నాయి, ఐదవ వార్డ్ లో మురికి కాలువ పేరుకుపోయి నీరు బయటకు వస్తున్నడంతో వార్డు కౌన్సిలర్ అన్నగోని వినోద్ గౌడ్ తో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్ ఆరోజు పరిశీలించి మురికి కాలువలు మరమ్మత్తు చేయిస్తానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా గురువారం ఉదయం మున్సిపల్ సిబ్బందితో డ్రైనేజీ లను క్లీన్ అండ్ క్లియర్ చేయడం జరిగింది. అలాగే పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించడం జరిగింది. చాలా రోజుల నుండి వార్డులోని నయార పెట్రోల్ పంపు వద్ద డ్రైనేజీ వర్షం పడగానే జాం అయ్యి నీరు బయటికి వస్తున్నట్టం వల్ల సిబ్బందిని మ్యాన్ హోల్ డ్రైనేజీ లో పంపించి, చెక్ చేపించి, దాంట్లో ఇరుకున్న ఒక కుర్చీని బయటికి తీయడంతో క్లియర్ అయ్యింది.








# బీసీ సమాజాన్ని మోసం చేస్తున్న కాంగ్రెస్

- మతపరమైన రిజర్వేషన్లను స్వాగతించం
- ఏ ఒక్క బీసీ నైనా ముఖ్యమంత్రి చేశారా..?
- బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి



**మెదక్ కలెక్టరేట్ జులై 24 (సిరిన్యూస్):** బీసీ సమాజాన్ని మోసం చేస్తున్నది రాష్ట్ర ప్రభుత్వమే అని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి అన్నారు. రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు గురువారం పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారి అధ్యక్షతన బీసీ రిజర్వేషన్ పై మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. 42 శాతానికి బీసీల రిజర్వేషన్ పెంచుతామని తెలంగాణ గవర్నమెంట్ చెప్పినప్పుడు మేము స్వాగతించాం. కానీ భారత రాజ్యాంగం అంబేద్కర్ గారు చెప్పిన మతపరమైన రిజర్వేషన్లను స్వాగతించబొమ్మన్నారు.. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం లో కొత్తగా ఎప్పుడూ లేని విధంగా ముస్లింలలో ఓబిసి ముస్లింలు 10 శాతం అని చెప్తూ బీసీ సమాజాన్ని మోసం చేస్తుందని మండిపడ్డారు.గతంలో ముస్లింలది 4 శాతం అయితే ఇప్పుడు కొత్తగా 4 శాతం నుండి 10 శాతానికి పెంచడం అంటే 150 శాతం వాటా వాళ్లది పెంచడం...? అసలు బీసీలది మొదటగా 28% ఇప్పుడు అందులో ఈ బీసీ రిజర్వేషన్ అని తెచ్చి 42 శాతం అంటే అందులో 10% ముస్లిం ఓబీసీలు అని చెప్తున్నారు. 42 శాతం లో 10% పోతే ఇప్పుడు కొత్తగా బీసీలకు 32 శాతం అంటే ఈ గవర్నమెంట్ బీసీలకు 28 నుండి 32 కు అంటే 15% పెరగడం జరిగుతుందని అసలు ఇది ముస్లిం రిజర్వేషనా? బీసీ రిజర్వేషనా అనేది ప్రజలు గమనిస్తున్నారని ఈ ప్రభుత్వనికి ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగల్బాలు పలుకుతూ మేం బీసీ నాయకుడికి రాష్ట్ర అధ్యక్షున్ని చేసాము,జాతీయ అధ్యక్షున్ని చేశామని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క బీసీ నైనా ముఖ్యమంత్రిగా మీ జాతీయ పార్టీ పేరును ప్రతిపాదించిందా? 42 శాతం వాటాలో భాగంగా క్యాబినెట్లో ఎంత మంది బిసి మంత్రులు ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్,జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, MLN రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రాగి రాములు, సుభాష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మధుసూదన్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాముల నాయక్, జిల్లా నాయకులు రంజిత్ రెడ్డి, ప్రభాకర్, రాజేందర్, కల్కి నాగరాజు, సుంకోజు రాజు, మధు, శ్రీనివాస్, ఆంజనేయులు, లోకేష్, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు వరంలా కురిసిన వర్షాలు

- వనదుర్గ ప్రాజెక్టుకు జలకళ
- కురుస్తున్న వర్షాలు పొంగిపొర్లుతున్న ప్రాజెక్టు
- పచ్చని పొలాలకు ప్రాణం పోసిన వానలు



**పాపన్నపేట జులై 24 (సిరి న్యూస్):** ఎట్టకేలకు వరుణదేవుడు కరుణించడంతో పాపన్నపేట మండలంలో అన్నదాతల ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. తొలకరి జల్లుల కోసం కళ్లు కాయలు కాచేలా ఎదురుచూస్తున్న రైతులకు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు నిజంగా వరంలా మారాయి. మండలవ్యాప్తంగా కుండపోతగా కురుస్తున్న ఈ వానలతో వ్యవసాయ పొలాలన్నీ తగినంత నీటితో కళకళలాడుతున్నాయి. దీంతో రైతులు ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిక దిగుబడులపై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వరి నాట్లకు భూమి సిద్ధం చేసుకోగా, కొన్ని చోట్ల రైతులు నాట్లు వేయడం కూడా ప్రారంభించారు. ఈ వర్షాల కారణంగా వనదుర్గ ప్రాజెక్టులోకి భారీగా వర్షపు నీరు చేరి, గురువారం ప్రాజెక్టు పొంగి పొర్లడంతో రైతుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ప్రాజెక్టు నిండటంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో సాగు నీటికి ఢోకా ఉండదని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షాలతో మంచి పంట పండుతుందని రైతులు ధీమాతో ఉన్నారు.అని చెప్పవచ్చు.

# ఎడతెరిపి లేని వర్షాలతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

- తహసీల్దార్ కరీం



**నార్సింగి, జులై 24 (సిరి న్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక తహసీల్దార్ షేక్ కరీం కోరారు. తన కార్యాలయంలో షేక్ కరీం మీడియాతో మాట్లాడుతూ... గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల శిధిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మండల పరిధి గ్రామాల లో చాలా ఇళ్లు శిధిలావస్థలో ఉన్నాయని, ఆయా గ్రామ పంచాయితీ కార్యదర్శులు అలాంటి ఇండ్ల స్థితి గతులను తెలుసుకోని తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శిధిల మైన ఇళ్లలో ఉన్న వారిని అవకాశం ఉంటే వారి బంధువుల వద్ద, షెల్టర్ కు గానీ లేదా స్థానిక పాఠశాల కు తరలించాలని ఆదేశించారు. గత ఏడాది జప్తి శివునూరు లో ఒక ఇల్లు కూలిపోయే స్థితి లో ఉంటే వారిని వారి బంధువుల ఇంటికి తరలించామని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని, పాత ఇండ్ల పై, వాతావరణం వల్ల కూలిన ఇళ్ల ఏమైనా ఉంటే వాటి పై ప్రతి రోజు నివేదికను తహశీల్దార్ కార్యాలయానికి అందించాలని అన్నారు. తమ పరిధి లోని సహాయక చర్యలు తప్పకుండా చేపడతామని అన్నారు. మండల ప్రజలు పారిశుధ్యం పై చొరవ చూపాలని, ఇంటి పరిసరాలలో నీరు, చెత్త నిలువ లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వానాకాలం లో రోగాలు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, నీరు నిలువ ఉంటే వాటి వల్ల దోమలు వ్యాప్తి చెంది ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఆరోగ్య పరిరక్షణ కొరకు పారిశుధ్యం తో పాటు తగిన జాగ్రత్తలు పాటించాలని తహశీల్దార్ షేక్ కరీం కోరారు.

# ఎమ్మార్పీఎస్ నూతన గ్రామకమిటీ ఎన్నిక

- అధ్యక్షులు కిషన్ కుమార్ మాదిగ



**పెద్దశంకరంపేట జూలై 24 (సిరి న్యూస్):** పెద్ద శంకరంపేట కేంద్రంలో నూతన ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఎన్నిక మండల ఇన్చార్జి మెదక్ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ ఆధ్వర్యంలో గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది గ్రామ కమిటీ అధ్యక్షులు నాందేడ్ కిషన్ కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు నరేష్ మాదిగ అధికార ప్రతినిధి మహేష్ మాదిగ ప్రచార కార్యదర్శి శివ మాదిగ కోశాధికారి ఆదిత్య మాదిగ సహాయ కార్యదర్శి శేఖర్ మాదిగ ప్రధాన కార్యదర్శి నాందేడ్ నాగరాజు మాదిగ ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నాందేడ్ దుర్గ ప్రసాద్ జోగు సాయిలు.. నాందేడ్ బాలయ్య..సాయిలు. నాందేడ్ శంకర్.. ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు ఉషా నగళ్ళ మురళి మాదిగ మాట్లాడుతూ ఈనెల 28న మెదక్ సాయి బాలాజీ గార్డెన్ లో వికలాంగుల వృద్ధ వితంతువుల ఒంటరి మహిళల చేనేత కార్మికుల బీడీ కార్మికుల పెన్షన్ పెంపు కొరకు సన్నాహక సదస్సు కు ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ.. హాజరవుతున్నారు కావున పెద్ద సంఖ్యలో జన సమీకరణ జరగాలని ఆయన అన్నారు.

# రైతులకు సన్నవడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

- మండల బీజేపీ నాయకులు

**పెద్దశంకరంపేట, జులై 24 (సిరి న్యూస్) :** పెద్దశంకరంపేట్.. రైతులు పండించిన సన్నవడ్లకు ప్రభుత్వం వెంటనే 500 రూపాయల బోనస్ చెల్లించాలని పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. పూర్వ అధ్యక్షుడు కోణం విట్టల్ లు పేర్కొన్నారు.. గురువారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో..విలేకరులతో మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను ఇచ్చిన విధంగా రైతులు పండించిన సన్న వడ్లకు బోనస్ డబ్బులు 500 రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం మూడు మాసాల క్రితం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు విక్రయించిన సన్న వడ్లకు ప్రభుత్వం చెప్పిన విధంగా వెంటనే 500 రూపాయల బోనస్ చెల్లించాలని వారి డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో మండల బిజేవైఎం అధ్యక్షుడు. బుగుడాల కృష్ణ.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు...

# నేడు రేషన్ కార్డుల పంపిణీ
## తహసీల్దార్ శ్రీనివాసాచారి

**కొల్చారం జులై 24 (సిరి న్యూస్) :** కొల్చారం మండల పరిధిలోని 21 గ్రామపంచాయతీలు ఉండగా ప్రభుత్వం ఇటీవల నూతనంగా మంజూరు చేసిన తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేసేందుకు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి హాజరవుతున్నట్లు ఇట్టి కార్యక్రమాన్ని మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని గురువారం నాడు తాసిల్దార్ శ్రీనివాస్ చారి ఒక ప్రకటనలో తెలిపారు

# బగలాముఖీ అమ్మవారికి ప్రత్యేక పూజలు

- భక్తులతో కిటకిటలాడిన బగ లాముఖీ శక్తిపీఠం
- భక్తులకు అన్నదానం నిర్వ హించిన స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త-స్వరూప రాణి కుటుంబసభ్యులు



**శివంపేట జులై 24 (సిరి న్యూస్) :** దేశంలోనే అత్యంత శక్తిపీఠాలలోనే ఒకటైన శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో బగలాముఖీ అమ్మవారికి మహాపూజలు నిర్వహించడం జరిగినది. బగలాముఖీ అమ్మవారిని పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి విశేషమైన పసుపుతో హరిద్రార్చన నిర్వహించి, రుద్రాయామల, శ్రీసూక్త, దేవి సూక్త, బగలా అష్టోత్తర నామర్చనలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, మంత్రపుష్పం కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహించి, నానా విధఫలాలతో నైవేద్యం సమర్పించడం జరిగినది. అనంతరం బగలాముఖీ శక్తిపీఠం ప్రాంగణంలో అమ్మవారికి మహా మంత్ర హోవనము అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. తెలుగురాష్ట్రాల నుండి వచ్చిన అమ్మవారి భక్తులతో శ్రీబగలాముఖీ శక్తిపీఠం కిటకిటలాడింది. అమ్మవారి ప్రత్యేక పూజలలో బగలాముఖీ శక్తిపీఠం స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త - స్వరూప దంపతులు, తాజామాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త - స్వాతి దంపతులు, పబ్బ స్వరూప రాణి, రమేష్ గుప్త కుటుంబసభ్యులు అన్నదానం.. అమావాస్య పర్వదినం సందర్భంగా అమ్మవారి దర్శనభాగ్యం కోసం విచ్చేసిన భక్తులందరికి స్థలదాతలు పబ్బ రమేష్ గుప్త-స్వరూప, పబ్బ మహేష్ గుప్త-స్వాతి దంపతులు తమ స్వంత డబ్బులతో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. పబ్బ మహేష్ గుప్త యువసేన సభ్యులు, శివంపేట మండలం లోని వివిధ గ్రామాల గ్రామస్తులు, శ్రీ భగలా ముఖి శక్తిపీఠం భక్తులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై అవగాహన సభ

- అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేసిన విజృంభణ



**నార్సింగి, జులై 24 (సిరి న్యూస్) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం ఉదయం 10గంటలకు ఆయిల్ పామ్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తామని నార్సింగి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిని విజృంభణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈసదస్సులో జిల్లా ఉద్యానవన అధికారి ప్రతాప్ సింగ్, హెచ్ఓ రచన, సంతోష్, ప్రాజెక్ట్ మేనేజర్ కృష్ణ పాల్గొంటారన్నారు. ఆయిల్ పామ్ సాగు పద్ధతి, మెలుకువలు, పంట వల్ల కలిగే లాభాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. బంగారు జీవితానికి బాటలు వేసే ఆయిల్ పామ్ పంట ప్రయోజనాలను తెలుసుకునే అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరుచు కావాలని, సభకు తప్పకుండా హాజరు కావాలని విజృంభణ విజ్ఞప్తి చేశారు.

# రాంగ్ రూట్ లో వచ్చిన వాహనాలు సీజ్

- కేసులు నమోదు చేసిన పోలీసులు



**మనోహరాబాద్, జులై 24 (సిరి న్యూస్) :** జాతీయ రహదారిపై రాంగ్ రూట్లో వచ్చే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేసినట్లు ఎస్సై సుభాష్‌గౌడ్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం మనోహరాబాద్ మండలంలోని జాతీయ రహదారి వెంట పోలీసులతో తనిఖీలు నిర్వహిస్తూ యూ టర్న్ ల వద్ద రాంగ్ రూట్ లో వచ్చిన ఆరు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. డ్రైవర్ల పై కేసును నమోదు చేశామన్నారు. మండలంలోని కూచారం జాతీయ రహదారి యూటర్న్ నుండి కాళ్లకల్-ముప్పిరెడ్డిపల్లి పారిశ్రామిక ప్రాంతానికి వెళ్లడానికి వాహనాలను డ్రైవర్లు రాంగ్ రూట్లో వచ్చారని తెలిపారు. కూచారం జాతీయ రహదారి యూటర్న్ నుండి పారిశ్రామిక ప్రాంతానికి వెళ్లడానికి రాంగ్ రూట్లో వాహనాలు నడపడం వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలకు తీవ్ర విఘాతం ఏర్పడడమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని భావించినట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం రాంగ్ రూట్ లో వచ్చే వాహనాలపై ప్రత్యేక నిగా పెట్టామని ఎస్సై తెలిపారు. రాంగ్ రూట్లో వాహనాలు నడుపుతూ నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.

# ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలి

- ఉపాధ్యాయ సంఘాల నాయకుల డిమాండ్



**మనోహరాబాద్, జులై 24 (సిరి న్యూస్) :** ప్రభుత్వం విద్యారంగ ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలంటూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు గురువారం తహసీల్దార్‌కు తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం టీపీటీఎఫ్ మనోహరాబాద్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి చిరంజీవి మాట్లాడుతూ.... యూఎస్ పీఎస్ ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు మొదటి దశ పోరాట కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చామన్నారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించడం లేదని మండిపడ్డారు. 2023 నుండి పీఆర్సీని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూలు ప్రకటించాలన్నారు. డీఎస్సీ 2023 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపజేయాలని గుర్తు చేశారు. 1575 ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం ల పోస్టులను ప్రకటించాలన్నారు. జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతి ప్రైమరీ స్కూల్ లో ఇద్దరు టీచర్లు, 40 మంది విద్యార్థులు దాటితే 5 మంది టీచర్లు ఉండేలా చర్యలు తీసుకొని పాఠశాలలను బలోపేతం చేయాలని గుర్తు చేశారు. పెయింటింగ్ లో ఉన్న ఐదు డిఏ లను ప్రకటించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు పరిచి సి పి ఎస్ రద్దు చసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మోడల్ స్కూల్ టీచర్లకు సున్నా 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలన్నారు. కులగణనలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమినరేషన్ ఇవ్వాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట సమితి నాయకులు శశిధర్, మల్లేశం, రమా, మల్లిక తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# గురుపీఠంలో అభిషేకం అష్టోత్తరం అర్చన హారతి పూజలు

- భక్తులకు అన్నదానం నిర్వహించిన సోమన్న గారి శేఖర్ గౌడ్, మీనా దంపతులు



**శివంపేట్, జులై 24 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని గూడూరు గ్రామంలోని గురుపీఠంలో దత్తాత్రేయ స్వామి దేవాలయంలో, శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురవారం అమావాస్య సందర్భంగా అభిషేకం అష్టోత్తరం అర్చన హారతి పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమానికి అశేషమైన భక్తులు విచ్చేసి గురు దీవెనలు ఆశీస్సులు పొందారు. గురు పీఠ మునకు వచ్చిన భక్తులకు ఉసిరికాపల్లి గ్రామానికి చెందిన సోమన్న గారి చంద్రశేఖర్ గౌడ్ మీన దంపతులు అన్నదానం ఏర్పాటు చేశారు. అన్నదానం ఏర్పాటుచేసిన శేఖర్ గౌడ్ మీనాలకు ట్రస్టు సభ్యులు రాజా రమణా గౌడ్ ,కల్లూరి హరికృష్ణ దంపతులకు సన్మానం చేశారు. పూజా కార్యక్రమంలో తాజా మాజీ జెడ్పీటిసి పబ్బ మహేష్ గుప్తా, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ , స్థానిక మాజీ సర్పంచ్ స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, శివంపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్ గౌడ్, కొడకంచి శ్రీనివాస్ గౌడ్, పబ్బామహేష్ గుప్తా యువసేన సభ్యులు, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నలుగురు దొంగల అరెస్ట్



**చిన్నశంకరంపేట జూలై 24 (సిరి న్యూస్) :** దొంగతనం చోరీ కేసులలో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిట్లు తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ తెలిపారు.. డీస్పీ మాట్లాడుతూ,మండల పరిధి ఖాజాపూర్ గ్రామంలో ఇటీవల తీగుళ్ల మల్లయ్య ఇంట్లో దొంగతనం జరిగింది.గురువారం తెల్లవారుజామున 5 గంటలకు మండల కేంద్రంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా, బస్టాండ్ సమీపంలో అనుమానస్పదంగా నలుగురు వ్యక్తులు కనిపించారు. వీరు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేస్తుండగా వీరిని పోలీసులు పట్టుకొని విచారణ చేయగా గ్రామంలో పలు దొంగతనాలు చేశామని ఒప్పుకున్నట్లు తెలిపారు. వీరి నుంచి 1కిలోల వెండి, 13 తులాల బంగారం, 1లక్షా 24 వేల నగదు స్వాదిన పరచుకున్నట్లు,దొంగలను పట్టుకున్నందుకు ఎస్సై నారాయణ ను పోలీసులను డీఎస్పీ నరేందర్ గౌడ్ అభినందించారు.

# కృత్రిమ యూరియా సృష్టిస్తే చర్యలు తప్పవు





• కలెక్టర్ రాహుల్ రాజ్

**వెల్దుర్తి జూలై 24 (సిరి న్యూస్):** వెల్దుర్తి మండల కేంద్రంలో సుడిగాలి పర్యటన చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయమును తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... మెదక్ జిల్లాలో యూరియా కొరత లేదని రైతుల పంటలకు సరిపడే యూరియా ఉందని, ఎవరైనా కావాలని కృత్రిమ యూరియా కొరత సృష్టిస్తే మాత్రం తప్పకుండ చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. గురువారం వెల్దుర్తి,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ గోదాములో ఉన్న యూరియా నిల్వలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. యూరియా స్టాక్ ఎంతుంది.. ఇప్పటి వరకు రైతులకు ఎన్ని మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించారు.. ఇప్పుడున్న యూరియా సరిపోతుందా లేదా అని మండల వ్యవసాయ కాధికారి ఝాన్సీ ని అడిగి తెలుసుకున్నారు. అక్కడున్న కొంతమంది రైతులను కూడా యూరియా సమయానికి అందిందా లేదా అని అడిగి తెలుసుకున్నారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి, పలు సూచనలు అందజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ యూరియా లేదని ఎవరైనా సరే తప్పుడు వదంతులు సృష్టిస్తే, తప్పుడు కథనాలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అన్ని ఫర్టిలైజర్ దుకాణాలలో ఎరువులకు సంబందించిన స్టాక్ వివరాలు తప్పకుండ ఉండాలని, ఎన్ని బ్యాగులు యూరియా ప్రస్తుతం దుకాణంలో ఉన్నాయో వివరాలు తెల్పేలా బోర్డులు ఏర్పాటు చేయించాలని ఆయన ఆదేశించారు.ఫర్టిలైజర్ దుకాణాలను ప్రతి రోజు తనిఖీ చేయాలని మండల వ్యవసాయశాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అలాగే మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. మందులు నిల్వలు స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రతిరోజు విద్యార్థులు పాఠశాలకు హాజరై విధంగా తల్లిదండ్రులు చొరవ చూపాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య నాణ్యమైన భోజనం అందిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కలెక్టర్ రాహుల్ రాజ్, ఆర్డీవో జై చంద్రారెడ్డి, మండల విద్యాధికారి యాదగిరి, హెచ్చోడి సాంబయ్య, వ్యవసాయ అధికారిని ఝాన్సీ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ నర్సింగ్ యాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు

**మెదక్ కలెక్టరేట్ జులై 24 (సిరి న్యూస్):** గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మెదక్ జిల్లా పోలీసు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేయలని అన్నారు. యస్.హెచ్.ఒ. లు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించవలసిందిగా సూచించారు.మెదక్ జిల్లా ప్రజలు అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదని వాహన దారులు అతి వేగంగా వాహనాలను నడపరాదని స్కిడ్ అయ్యి పడి ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది.కనుక అతి వేగంగా వాహనాలను నడపరాదని తెలిపారు. ప్రమాద కారణాల దృష్ట్యా ఉధృతంగా ప్రవహిస్తున్న కాలువలు, నదులు, చెరువులు, కుంటలను చూడటానికి వెళ్లారాదన్నారు. రైతులు తమ పొలలాలో విద్యుత్ మోటార్ల వద్ద తగు జాగ్రత్త వహించి, విద్యుత్ స్తంభాలనుగాని,వైర్లను కానీ చేతులతో తాకకూడదని, నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లారాదని వాగులు వంకలు వంతెనలపై నుండి పొంగి, ప్రవహించే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదని తెలిపారు. శిధిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో నివాసం ఉండోద్దని, తడిగా ఉన్న కరెంట్ పోల్స్,ఎలక్ట్రిక్ వైర్స్ తాకవద్దని, గ్రామాలలో



చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని అన్నారు.అత్యవసర సమయంలో డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# లారీ డ్రైవర్‌ను పట్టుకున్న పోలీసులు




**నార్సింగి, జూలై 24 (సిరి న్యూస్):** ఉద్దేశ్యపూర్వకంగా లారితో ఢీ కొట్టి ఒకరి మృతికి కారణమై పారిపోయిన లారీ డ్రైవర్ ను కాపు కాసి పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. రామాయంపేట సీఐ ఆశం వెంకటరాజు కథనం ప్రకారం ఈనెల 23న సత్తిరెడ్డి అనే వ్యక్తి తన బంధువులతో పాటు ఆల్టో కారులో బంధువుల అంత్యక్రియలలో పాల్గొని తిరిగి వెళుతున్న క్రమంలో మధ్యాహ్నం నార్సింగి మండల పరిధిలోని జాతీయ రహదారి 44 వల్లూరు వద్దకు చేరుకోగా వెనుక వైపు నుంచి లారీ డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా లారీని నడుపుతూ కారును ఢీ కొట్టి పారిపోయాడు. కారును ఢీ కొట్టి ఆపకుండా పారిపోతున్న లారీని వెంబడించి వల్లూరు బస్టాప్ వద్ద సత్తిరెడ్డి, సోదరుడు వెంకటరెడ్డి కారు దిగి ఆపుతుండగా, లారీ డ్రైవర్ ఉద్దేశపూర్వకంగా సత్తిరెడ్డిని ఢీ కొట్టి పారిపోయాడు. ఈ క్రమంలో సత్తిరెడ్డి రోడ్డు పై పడిపోవడంతో లారీ చక్రాలు అతని తలపై నుంచి వెళ్ళి తీవ్ర గాయాలు అయి అక్కడికక్కడే మరణించాడు. ఇది గమనించిన కొందరు లారీని వెంబడించగా లారీ డ్రైవర్ తూప్రాన్ వద్ద లారీని వదిలి పారిపోయాడు. వదిలి వెళ్ళిన లారీని తిరిగి తీసుకు వెళ్ళడానికి అక్కడికి వచ్చిన లారీ డ్రైవర్లు మెయిన్, హాసన్ (రాజస్థాన్ వాసులు)లను అక్కడే మాటు వేసి ఉన్న పోలీసులు అదుపులోకి తీసుకొని, లారీని స్వాధీనం చేసుకున్నారు. చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకున్న సీఐ వెంకటరాజు, నార్సింగి ఎస్ఐ బీ. సృజన, హెడ్ కానిస్టేబుల్ మల్లేశం, కానిస్టేబుల్ సాజిద్ అలీ, రాజు, కరుణాకర్, ఖాజా జహంగీర్ లను తూప్రాన్ డీఎస్పీ నరేందర్ గౌడ్ అభినందించారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

• ఎంపీడీవో, ఎంపీఓకు వినతి పత్రం అందజేత



**చేగుంట జూలై 24 (సిరి న్యూస్):** పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ చేగుంట మండలం ఈపంచాయతి కంప్యూటర్ ఆపరేటర్ లు మండల అభివృద్ధి అధికారి చిన్నారెడ్డి, మండల పంచాయతి అధికారి ప్రశాంత్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామ పంచాయతీలకు సంబంధించిన అన్ని ఆన్ లైన్ పనులను సకాలంలో నిర్వహిస్తున్నామని,తమ సేవలను గుర్తించి,గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలను చెల్లించాలని, వేతనాలు అందకపోవడంతో తమ కుటుంబాలు,గడవడం కష్టంగా మారిందని,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ పంచాయతీ ఆపరేటర్లు వి, రవీందర్, సి హెచ్ శ్రీనివాస్, సందీప్, ఎన్ నవీన్, కాషాబోయిన శ్వేతా,పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేత



**చేగుంట జూలై 24 (సిరి న్యూస్) :** చేగుంట మండల పరిదిలోని వడియారం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల,విద్యార్థిని,విద్యార్థులకు టైబెల్టులు,కోసం ప్రధాన నోపాధ్యాయులు సిద్ధరాములు, వడీయారం గ్రామానికి చెందిన గీత కార్మికుడు వెంకట గౌడ్ కోరగా, వెంటనే స్పందించి, విద్యార్థుల కోసం, తనకు తోచిన సహాయంగా 8,000 వెల రూపాయలు చెక్కును అర్థక సహాయం గా ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములుకి అందచేశారు, ఉపాధ్యాయులు ,చిప్ప నారాయణ, డప్పు రాములు, బండారి రాము లు,గుని నర్సింలు, గుని గణేష్, గుని రాములు, బండారి బాలయ్య, చిప్ప రాములు, నాగరాజు తదితరులు పాల్గొనడం పాల్గొన్నారు.

# పౌల్ట్రీ యజమానికి నోటీసులు అందజేసిన పంచాయతీ కార్యదర్శి

**చేగుంట జూలై 24 (సిరి న్యూస్) :** చేగుంట మండలం పెద్ద శివనూర్, గ్రామం లో ఉన్న పౌల్ట్రీ ఫామ్ నుంచి, దుర్వాసన, ఈగలు, దోమలు, గ్రామంలో వస్తున్నాయని, దీని ద్వారా గ్రామంలో, దుర్వాసన, ఈగలు, దోమలు,ఇంట్లోకి వస్తు, గ్రామంలో ఉన్న ప్రజలకు డెంగ్యూ,టైఫాయిడ్ ,జ్వరాలు, వాంతులు, వస్తున్నాయని గ్రామస్తులు పంచాయతీ సెక్రెటరీ ఫిర్యాదు చేశారు, విషయం తెలుసుకున్న గ్రామపంచాయతీ సెక్రెటరీ , పౌల్ట్రీ యజమాన్యానికి నోటీసులు జారీ చేశారు, పౌల్ట్రీ యాజమాన్యం, మాట్లాడుతూ గ్రామంలో మందుతో పిచికారి, చేయిస్తానని, పంచాయతీ కార్యదర్శికి తెలియజేశారు.



# చదువుతోనే మహిళల భవిష్యత్

- సంగారెడ్డి మహిళా డిగ్రీ కళాశాల, వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (సిరి న్యూస్) :** విద్యార్థినులు, విద్యను అభ్యసిస్తూ భవిష్యత్తును స్వయం సాధికారత వైపు తీర్చి దిద్దుకోవడానికి ప్రభుత్వం అన్ని రకాల వసతులు కల్పిస్తోందని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పేర్కొన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ వర్షాన్ని లెక్కచేయకుండా సంగారెడ్డి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలనుకళాశాల ప్రాంగణం ను సందర్శించారు . కళాశాల ప్రాంగణం లో నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ బాలికల వసతి గృహాన్ని కూడా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. చదువుతో నే మహిళలకు భవిష్యత్తు, భద్రత అని అన్నారు. వసతి గృహంలో సౌకర్యాలు ఎలాఉన్నాయి అని విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు .విద్యార్థుల హాజరును పరిశీలించిన కలెక్టర్, తరగతుల నిర్వహణ పద్ధతులు, అధ్యాపకుల వివరాలు ఆరా తీశారు. వసతి గృహంలో శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మహిళా కళాశాలలో భద్రతా ఏర్పాట్లపై కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. రాత్రివేళ భద్రతా సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని, సీసీ కెమెరాలు పూర్తిస్థాయిలో ఉన్నాయా అని ప్రశ్నించారు .సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాల అన్నారు.విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని వసతి గృహ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ అరుణాబాయి, సంగారెడ్డి తాసిల్దార్ జయరామ్, వసతి గృహ సంక్షేమ అధికారి కల్పన, సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లాడియం కార్బన్ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- సంగారెడ్డి సీపీఎస్, ఐడీఏ బొల్లారం పోలీసుల సంయుక్త ఆపరేషన్
- రూ: 1.52 కోట్లు విలువ గల 38 కిలోల పల్లాడియం కార్బన్ స్వాధీనం
- హ్యుందాయ్ క్రెటా కారు, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం
- ముగ్గురు నిందితుల అరెస్ట్
- వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయం లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ఫార్మా కంపెనీలలో పల్లాడియం కార్బన్ దొంగతనాలకు పాల్పడుతున్న దొంగలను సంగారెడ్డి సిసిఎస్,ఐడిఏ బొల్లారం పోలీసుల సంయుక్త ఆపరేషన్‌లో సుమారు రూ.1.52 కోట్లు విలువ గల పల్లాడియం కార్బన్ స్వాధీనం చేసుకొని, 3-నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. వివరాలలోనికి వెళితే తేది 01 డిసెంబర్ 2024 రాత్రి ఐడిఏ బొల్లారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎస్.వి కో-ఆపరేటివ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ప్లాట్ నెం.151 లో ఉన్న రాంపెక్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పల్లాడియం కార్బన్ దొంగతనం జరిగినట్లు ఫిర్యాది ఏజిఎం పి.కామే శ్వర శర్మ ఫిర్యాదు మేరకు బొల్లారం పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. జిల్లా ఎస్పీ గారి ఆదేశానుసారం సిసిఎస్ సంగారెడ్డి, ఐడిఏ బొల్లారం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి దర్యాప్తు ప్రారంభించడం జరిగింది. సాంకేతిక ఆధారంగా, నమ్మదగిన సమాచారం మేరకు గురువారం, ఉదయం 6:00 గంటల సమయంలో, కాజిపల్లి చౌరస్తా, ఓ ఆర్ ఆర్ సర్వీస్ వద్ద ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 38 కిలోల పల్లాడి యం కార్బైన్, 5 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది. అరెస్టు చేసిన నిందితుల వివరాలు అమోల్ బాపు జాగడే, రవీంద్ర భగవాన్, గణేష్ మహాదేవ్ పరారీలో ఉన్న నిందితుల వివరాలు సాంబశివుడు, అక్షయ్ చవాన్, లాలా పాటిల్, ప్రధాన నిందితుడు నేరస్తుడు సాంబశివుడు వివిధ ఫార్మా కంపెనీలో పని చేయడం వలన అతనికి పల్లాడియం కార్బన్ యొక్క విలువ గురించి పూర్తి అవగాహన కలదు. దానిని ఆధారంగా చేసుకుని తప్పుడు మార్గంలో అక్రమంగా డబ్బులు సంపాదించాలనే దురుద్దేశ్యంతో గతంలో అతను పూణేలో ఫార్మా కంపెనీలో పనిచేసేటప్పుడు అక్కడ అతనితో పని చేస్తున్నా ప్రసాద్ మరియు అన్మోల్ జగ్గే అలియాస్ రాజుతో పరిచయం చేసుకొని, ఫార్మా కంపెనీలో పల్లాడియం కార్బన్ ను దొంగతనం చేసి తీసుకురావలసిందిగా, దానిని అమ్మగా వచ్చిన డబ్బులను సమానంగా పంచుకుందాం అని చెప్పి, నేరస్తుడు సాంబశివుడు పూణేలో లో పని మానేసి తిరిగి హైదరాబాద్ వచ్చి పల్లాడియం కార్బన్ లభించే ఫార్మా కంపెనీల గురించి తెలుసుకుంటూ అక్కడ పనిచేస్తున్న స్టోర్ సిబ్బందికి డబ్బులు ఆశ చూపెట్టి అట్టి కంపెనీ యొక్క మెటీరియల్ గురించి పూర్తి సమాచారం తీసుకొని ప్రసాద్ టీం లేదా అన్మోల్ జాగడే టీంకు తెలియజేస్తుండేవాడు. ఈ కేసు చేధనలో కీలకంగా ఉన్న సిసిఎస్ ఇన్స్పెక్టర్ వి.శివకుమార్, ఇన్స్పెక్టర్ పి.రాము నాయుడు, ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి, ఐడిఏ బొల్లారం పోలీసు స్టేషన్, ఎస్ఐ శ్రీకాంత్ మరియు సిబ్బంది రేక్య, అన్వర్, శశిధర్, ప్రశాంత్, ఉదయ్ కిరణ్, సతీష్, వామ్ దాస్, మోహన్ లను ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. ఈ ప్రెస్ మీట్ నందు పటాన్‌చెరు డిఎస్పీ ప్రభాకర్, ఇన్స్పెక్టర్ వి.శివకుమార్ (సిసిఎస్), ఇన్స్పెక్టర్ పి. రాము నాయుడు (సిసిఎస్), ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి (ఎస్ హెచ్ ఓ, ఐడిఏ బొల్లారం), ఎస్ఐ శ్రీకాంత్ (సిసిఎస్) సిబ్బంది పాల్గొన్నారు.

# టీసేఫ్ యాప్‌తో మహిళలకు భద్రత

- షీటీం హెడ్ కానిస్టేబుల్ నజీరొద్దీన్

**ఝరాసంగం జూలై 24 (సిరి న్యూస్) :** మహిళలు లైంగిక దాడులను ఎదుర్కోవడానికి టీ సేఫ్ యాప్ ఎంతోఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు యాప్‌ను డౌన్ లోడ్ చేసుకోవాలని షీ టీం హెడ్ కానిస్టేబుల్ నజీరొద్దీన్ అన్నారు. గురువారం ఝరాసంగం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో మహిళలు,బాలికల భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.సమాజంలో మహిళలు,బాలికల పై జరుగుతున్న లైంగిక దాడులు, గృహహింస లాంటి సంఘటనలు చైతన్యంతో ఎదురించాలన్నారు.సైబర్ క్రైం కు సంబంధించి 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలని చిన్న పిల్లల భద్రతకు సంబంధించి 1098 నెంబర్‌కు ఫోన్ చేయా లని సూచించారు.కార్యక్రమంలో షీ టీం కానిస్టేబుల్ గౌతమి పాఠశాల ప్రిన్సిపాల్ టేనా వతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# హత్య కేసును ఛేదించిన పోలీసులు

- హత్య కేసులో ప్రధాన నిందితులను పట్టుకుని రిమాండ్ కు తరలింపు




**శివంపేట్ జూలై 24 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా తూప్రాన్ డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా గత నాలుగు రోజుల క్రితం శివంపేట్ మండల పరిధి మాగ్గూంపూర్ లో జరిగిన హత్య కేసులో సాభిల్ 22 బొరబండ అనే వ్యక్తి చనిపోయిన కేసులో ప్రధాన నిందితులను చాకచక్యంగా నలబై ఎనిమిది గంటల వ్యవధి లో పట్టుకొని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఈ కేసులో ముఖ్యంగా సాభిల్ అనే యువకుడు మైనర్ అమ్మాయిని ప్రేమించడం జరిగింది, ఇది తెలుసుకున్న అమ్మాయి సమీప బంధువులు సాభీల్ ను వద్దని మందలించిన అతను వినక అమ్మాయిని నాకిచ్చి పెండ్లీ చేయాలని డిమాండ్ చేయడం లేకపోతే, అమ్మాయి ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తానని బ్లాక్ మెయిల్ చేయడంతో సమీప బంధువైన అప్సర్ ఇతని స్నేహితుడు సంతోష్ అనే వ్యక్తి కలసి హత్య చేసినట్లు ఒప్పుకున్నారని డీఎస్పీ తెలిపారు. ఈ కేసును ఛేదించిన తూప్రాన్ సిఐ రంగ కృష్ణ, శివంపేట్ ఎస్ఐ, మధుకర్ రెడ్డి, పోలీస్ సిబ్బందిని డీఎస్పీ నరేందర్ గౌడ్ అభినందిస్తూ త్వరలో రివార్డ్ అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర యోగాసన స్పోర్ట్స్, అసోసియేషన్ ఉపాధ్యక్షుడి ఎన్నిక



**చేగుంట జూలై 24 (సిరి న్యూస్) :** రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ సమావేశంలో లో మెదక్ జిల్లా చేగుంట పట్టణానికి చెందిన, కర్ణం గణేష్ రవికుమార్ ను రాష్ట్ర యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు శ్రీధర్ రావు, నందనం కృపాకర్, ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. వారు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటి తెలంగాణ రాష్ట్రం వరకు యోగ కోసం విశేష సేవలు అందించి,సాధించదానికి విశేష కృషి చేసినాడని,మళ్ళీ తెలంగాణ యోగసనా స్పోర్ట్స్ కు పూర్వ వైభవం తీసుకు రావాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ఉపాధ్యక్ష పదవి వచ్చినందుకు మెదక్ జిల్లా యోగ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ముద్దుల సత్యనారాయణ,మంగ బాలేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి మేడ బుజగేందర్ రెడ్డి,ఆర్గనైజింగ్ కార్యదర్శి నవ్వత్ సురేష్, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# పీఆర్ అమలు చేయాలి

- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు ఎమ్మార్వో కు వినతి పత్రం. !!



**శివంపేట్ జులై 24 (సిరి న్యూస్) :** శివంపేట మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపుమేరకు మండల రెవెన్యూ అధికారి కమలాద్రి చారి కి వినతిపత్రం అందజేశారు. వినతి పత్రం ద్వారా ప్రభుత్వానికి వెంటనే పిఆర్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్ డి ఏ మరియు బకాయిలు చెల్లించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, డీఎస్సీ 2003 వారికి ఓ పి ఎస్ అమలు చేయాలని అదేవిధంగా సామాగ్ర శిక్ష ఉద్యోగులకు సమ్మెకాల వేతనాలు వెంటనే చెల్లించాలని మినిమం టైం స్కేల్ అమలు చేయాలి అని బదిలీలు పదోన్నతులు కల్పించి, 10000 పిఎస్ హెచ్ఎం ప్రమోషన్స్ కల్పించాలని వినతి పత్రంలో ఎమ్మార్వో కమలాద్రి చారి కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో శివంపేట మండల టి పి టి ఎఫ్ మరియు యూటీఎఫ్ బాధ్యులు నారాయణ గౌడ్, కనకరాజు, వి సంతోష్ కుమార్ గుప్తా, రాజేంద్రప్రసాద్, కే శ్రీనివాస్, చక్రు సింగ్, సింహం శ్రీనివాస్ ,ప్రసాద్, జీవరత్నం, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ హీరా సింగ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**జహీరాబాద్ జూలై 24 (సిరి న్యూస్) :** భవిష్యత్ తెలంగాణ ఆశాకిరణం పాలక ప్రభుత్వానికి ముచ్చేమటలు పట్టిస్తున్న BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గౌ, శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కె. టి. ఆర్) జన్మదినం పురస్కరించుకొని ఈరోజు ఎమ్మెల్యే క్యాంపస్ కార్యాలయం లో గౌరవ శాసనసభ్యులు శ్రీ కొనింటి మానిక్ రావు గారు, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులతో కలసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ....ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతు కె. టి. ఆర్ తెలంగాణ కు భవిష్యత్ ఆశాకిరణం,కెసిఆర్ గారి ప్రభుత్వం లో మంత్రి గా తెలంగాణ బ్రాండ్ ని విశ్వావ్యాప్తం చేసిన కె.టి. ఆర్ గారు భవిష్యత్ లో ఉన్నత శిఖరాలకు చేరుకొని ప్రజలు మరింత సేవ చేసేందుకు ఆ భగవంతుడు వారికి శక్తిని ఇవ్వాలని ప్రార్థిస్తూ వారు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి , ఝ రాసంగం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, pacs చైర్మన్ మచ్చేం దర్,ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్,మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్,బి ఆర్ ఎస్ వి అధ్యక్షులు రాకేష్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్, బి సి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్, మాజీ కోహీర్ మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షులు రవి కిరణ్,మాజీ మొగుడంపల్లి మండల ఫోరం అధ్యక్షులు సురేష్,మాజీ సర్పంచ్ లు చిన్న రెడ్డి, అబ్రహం,విజయ్, జగదీష్, నాయకులు పర్వేజ్ పటేల్, సాయిద్, శంకర్, వీర్ శెట్టి,చంద్ర కాంత్ రెడ్డి రాతోడ్ భీమ్ రావు నాయక్, అభిషేక్ రెడ్డి,బి ఆర్ ఎస్వి నాయకులు పర్శురామ్, సి ఎం అశోక్ రెడ్డి, ఫయాజ్,లావణ్ సందీప్, ప్రవీణ్, మనోజ్ పాల్గొన్నారు.....



**జహీరాబాద్. జూలై 24 (సిరి. న్యూస్):** బి.ఆర్.ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కె.టి.రామారావు గారి జన్మ దినం సందర్భంగా మొగుడంపల్లి మండల కేంద్రంలో ఈ రోజు జరిగిన కార్యక్రమంలో వై.నరోత్తం గారు పాల్గొని పార్టీ నాయకులతో కలిసి జన్మదిన కేక్ ను కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను జరుపుకోవడం జరిగింది, మరియు గిఫ్ట్ ఏ స్మైల్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో బీఆర్ఎస్ నాయకులు శికారి గోపాల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులకు వై.నరోత్తం గారి చే పరీక్ష ప్యాడ్ లను పంపిణీ చేయడం జరిగింది,ఈ సందర్భంగా వై.నరోత్తం గారు మాట్లాడుతూ కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ రాష్టానికి బీఆర్ఎస్ పార్టీ ఎంతో అవసరమని అన్నారు, పాఠశాలలో మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి అటు తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు తేవాలని అన్నారు, నాయకులు శికారి గోపా ల్,బి.రాములు, కె.వెంకట్,చల్లా శ్రీని వాస్ రెడ్డి,యం.జైపాల్,జేట్టప్ప, కృపా కర్, శికారి శ్రీనివాస్, విఠల్,బాల్ రాజ్, బి.దిలీప్,జి.విజయ్,నాగన్న,సంతోష్, నర్సింలు, రాజు, అంజన్న, అనంత్ రామ్,సంజీవ్,పాఠశాల హెచ్. యం.యం.డి.మక్సూద్ అలీ,టీచర్ ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

**అందోల్ జులై 24 (సిరి న్యూస్) :** జోగిపేటలో బిఆర్ఎస్ అధ్యక్షుడు కేటీఆర్ జన్మదిన వేడుకలు పబ్బతి హనుమాన్ చౌరస్తా లో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు పార్టీ నాయకులతో ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ జరిపించారు. అంతేకాకుండా పార్టీ నాయకులకు కేకు తినిపించి కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు అని తెలియజేశారు. అమావాస్య సందర్భంగా జోగిపేటలో ముత్యాలమ్మ దేవాలయంలోకీ వెళ్లి అమ్మవారికి పూజలు చేయించి అమ్మవారిని దర్శించుకుని అన్న ప్రసాదంలో పాల్గొన్నారు. డిసిసిబి వైస్ చైర్మన్ జైపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ డి బీ నాగభూషణం, మల్లికార్జున్, బిఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, సారా శ్రీధర్, పైతర సాయికుమార్, వీరారెడ్డి, శంకరయ్య, ఖాజా పాషా, బిర్లాశంకర్, రొయ్యల సత్యం, సుధాకర్ గౌడ్, దాసరి దుర్గేష్, పరిపూర్ణ, అల్లే గోపాల్, లక్ష్మణ్, జాహింగీర్ఖాన్, శంకర్రావు, అరిగే రాకేష్, ఇమ్రాన్, సాయికుమార్, సల్మాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.




**జిన్నారం, (సిరి న్యూస్):** మాదారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ ఆధ్వర్యంలో జిన్నారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేటీఆర్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి అనంతరం మొక్కలు నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల పక్షాన పని చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజల కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తున్న కేటీఆర్ కు భగవంతుడు మరింత శక్తిని ఇవ్వాలని భగవంతుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు వెంకటేశం గౌడ్ మండల అధ్యక్షుడు రాజేష్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ కొరివి ఆంజనేయులు జనార్దన్ భార్గవ్ శివరాజ్ ప్రభాకర్ శ్రీకాంత్ గౌడ్



రామకృష్ణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రతి స్కూల్‌లో లైబ్రరీ ఉండాలి

- ఎంఈఓ వీపీ నాగేశ్వర్ నాయక్

**పటాన్ చెరు, జూలై 24 (సిరి న్యూస్) :** మండలంలోని అన్ని స్కూల్లకు లైబ్రరీ బుక్స్ పంపిణీ చేసామని, అందరూ హెడ్ మాస్టర్లు ప్రతి స్కూల్లో లైబ్రరీ నిర్వహించాలని పటాన్ చెరు మండల విద్యాధికారి వి. పి. నాగేశ్వర్ నాయక్ అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో జరిగిన కాంప్లెక్స్ మీటింగ్ కు అయన హాజరై మాట్లాడారు. అన్ని స్కూల్స్ కి గ్రంధాలయ పుస్తకాలు పంపిణీ పూర్తి చేశామని చెప్పారు. విద్యార్థుల కు రోజు వారీగా పుస్తకాలు ఇస్తూ ప్రత్యేక నోటు బుక్ లో ఆ వివరాలు నమోదు చేయాలన్నారు. ఈ రెండు రోజులు ఎస్ జి టీ టీచర్ల కు కాంప్లెక్స్ మీటింగ్ లు ఉంటాయన్నారు. 30,31 వ తేదీలలో స్కూల్ అసిస్టెంట్ లకు, పండిట్ లకు సమావేశాలు ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలన్నారు. అలాగే మిడ్ డే మీల్స్ విషయం లో కూడా తగిన జాగ్రత్త లు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ లక్ష్మారెడ్డి, స్థానిక హెడ్ మాస్టర్ స్పందనా చౌదరి, పలు పాఠశాల ల టీచర్లు విఠల్ రెడ్డి, దేవిదాసు, రామ్ చందర్, జనార్దన్,సి ఆర్ పి లు పాల్గొన్నారు.



Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



## కార్మికుడి కుటుంబానికి అండగా
# నిలిచిన ఎమ్మెల్యే జీఎంఆర్

- అగర్వాల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడికి 55 లక్షల రూపాయల నష్టపరిహారం
- యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం
- ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలు పాటించాలి

**పటాన్ చెరు, జూలై 24, (సిరి న్యూస్):** కార్మిక రంగం నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మిక రంగానికి అండగా నిలుస్తూ వారి కష్టనష్టాల్లో ముందుంటున్నారు. తాజాగా... బీహార్ రాష్టానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్ చెరు డివిజన్ పరిధి లోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో గత 12 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ యాజమాన్యాన్ని సంప్రదించగా... నామ మాత్రపు నష్ట పరిహారం చెల్లిస్తామని సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక కార్మిక నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కంపెనీ ఎండి అమిత్ అగర్వాల్ తో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 55 లక్షల రూపాయలతో పాటు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు. అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. రెండు రోజుల్లో నష్టపరిహారానికి సంబంధించిన పూర్తి డబ్బులు అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం రాష్ట నాయకులు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్, ఉత్తర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## చౌటకూర్ మండల్, అందోల్ మండలంలో
# మంత్రి పర్యటన



**అందోల్ జులై 24 (సిరి న్యూస్) :** రాష్ట వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆందోల్ నియోజకవర్గ పర్యటనలో చౌటకూర్ , అందోల్ మండలాలలో పర్యటన భాగంగా చౌటుకూరు మండల కేంద్రం లో ఉన్నా హోటల్ లో స్థానిక నాయకులతో కలసి మాట్లాడారు. హోటల్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు . హోటల్ లో తయారు చేస్తున్న వంటకాలను పరిశీలించారు . ఫుడ్ సేఫ్టీ నిబంధలను పాటించాలని నిర్వాహకులను కోరారు. నూతనంగా నిర్మిస్తున్న కేజీబీవీ స్కూల్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , పోలీస్ స్టేషన్ నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేశారు. అనంతరం , సుల్తాన్ పూర్ జెఎన్ టి యు కాలేజీ ప్రహారి గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. జెఎన్టియు విద్యార్థుల కు మంత్రి సహకారం తో అందించిన 100 సైకిల్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ సైకిల్ ను స్వయంగా నడిపి ఆనందం వ్యక్తం చేశారు. సుల్తాన్ పూర్ జె ఎన్ టి యు కాలేజీ లో అధునాతన ఆడిటోరియం ను , 200 ఫీట్ల టవర్ ను , అత్యాధునిక సైన్స్ ల్యాబ్ లను నిర్మిస్తున్నామన్నారు మంత్రి దామోదర్ రాజనర్సింహ . పర్యటనలో భాగంగా అందోల్ లో నిర్మిస్తున్న నర్సింగ్ కాలేజీ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణ పనులను శర వేగంగా పూర్తి చేయాలనీ మంత్రి అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాండు , మండల రెవిన్యూ అధికారులు , ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# పెండింగ్ కేసుల పరిష్కారానికి
# 90 రోజులు మధ్యవర్తిత్వ డ్రైవ్

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సౌజన్య

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (సిరి న్యూస్) :** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య స్థానిక కోర్టు ప్రాంగణంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ప్యానెల్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ న్యాయవాదులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.సౌజన్య మాట్లాడుతూ కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి 90 రోజులు మధ్యవర్తిత్వ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జులై 1, 2025 నుండి నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ దేశంలోని మీడియేషన్ క్యాన్సిలేషన్ ప్రాజెక్ట్ కమిటీ సహకారంతో స్పెషల్ మీడియా ప్రారంభించినట్లు వారు తెలిపారు. ఇది దేశంలోని అన్ని తాలూకా కోర్టులు, జిల్లా కోర్టులో, హైకోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల పరిష్కారానికి 90 రోజుల మధ్యవర్తిత్వ డ్రైవ్ అని వారు వివరించారు. జిల్లా అంతటా కోర్టులలో పెండింగ్లో ఉన్న కేసుల్లో మధ్యవర్తిత్వం నిర్వహించడం ద్వారా సామరస్య పూర్వక పరిష్కారం తీసుకోవడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు, దీని కింద వర్తించే కేసులలో గరిష్ట సామరస్యపూర్వక పరిష్కారాన్ని సాధించే లక్ష్యంతో కోర్టుల నుండి కేసులను మధ్యవర్తిత్వానికి సూచించడానికి ప్రయత్నాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ విషయంలో వివాహ వివాదాలు, ప్రమాద క్లెయిమ్, గృహహింస, చెక్ బౌన్స్, వాణిజ్య వివాదాలు, సర్వీస్ విషయాల, క్రిమినల్ కాంపౌండ్ కేసెస్, వినియోగదారుల వివాదాల కేసులు, రుణ రికవరి కేసులు, విభజన కేసులు, తొలగింపు కేసులు, భూ సేకరణ కేసులు ఇతర తగిన సివిల్ కేసులకు సంబంధించిన వారి పెండింగ్ కేసులను సామరస్య పూర్వక పరిష్కారం కోసం కోర్టులలో మధ్యవర్తిత్వం చేయమని వారు పార్టీలను అభ్యర్థించారు దీనివల్ల ప్రజలు పెండింగ్లో తమ కేసులను కోర్టులో మధ్యవర్తిత్వం వహించాలని ఆ కేసులను పరిష్కరించే ప్రయత్నాలలో పూర్తి సహకారాన్ని అందించాలని వారు కోరారు. ఈ సమావేశం నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య, ప్యానెల్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ న్యాయవాదుల తదితరులు పాల్గొన్నారు.



## కురుస్తున్న వర్షాల పట్ల పురాతన ఇళ్లల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- మున్సిపల్ కమిషనర్ ఏ. రవీందర్



**అందోల్ జులై24 (సిరి న్యూస్) :** ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో ఉన్న ఎండ తెరవకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పురాతన ఇళ్ళల్లో నివసిస్తున్న అటువంటి ప్రజలు తక్షణమే వాటిని కాలి చేసి సురక్షిత భవనాల్లో ఉండవలసిందిగా ఆయన అన్నారు. కూలిపోయే స్థితిలో ఉన్న గృహాలకు ఇదివరకే నోటీసులు ఇవ్వడం జరిగింది. అట్టివారు కచ్చితంగా కాలి చెయ్యని యెడల పురపాలక చట్ట ప్రకారం అట్టి ఇంటిని కూల్చివేసి సంబంధిత యజమానిపై చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఏ రవీందర్ అన్నారు.

## కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (సిరి న్యూస్):** సంగారెడ్డి మండలంలో బుధవారం రోజున కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు 30 రోజుల శిక్షణ అనంతరం 50శాతం సబ్సిడీతో మిషన్లు, సర్టిఫికెట్ అందజేస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు కళ్యాణి, లక్ష్మీప్రియ, డిఆర్డిఏ విజయ్ కుమార్, సంజీవ అజిత్ సింగ్, పాల్గొనడం జరిగింది. 18 నుండి 50 ఏళ్ల వయసు ఉన్న మహిళలకు నెల రోజులపాటు శిక్షణ ట్రైనింగ్ సర్టిఫికెట్ ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు.




# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ

**కొండాపూర్, జూలై 24 (సిరిన్యూస్) :** కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలో పడమటి అనంతరెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రి బిఆర్ యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కే టీ ఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా మునిదేవునిపల్లి గ్రామం నుండి కాలినడకన రోజు గొల్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుకొనుటకు వెళ్తున్న పాఠశాల విద్యార్థులకు టిఆర్ఎస్ నాయకులు పడమటి అనంతరెడ్డి సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు కేటీఆర్ జన్మదినం సందర్భంగా మాకు సైకిల్ లను అందజేయడం ఆనందంగా ఉందని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



శుక్రవారం
జులై-25-2025
www.siridaily.com
సిరి


# ఆయిల్ పామ్ పంట సాగుకు అన్నిరకాల భూములు అనుకూలం



- పటాన్ చెరు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి అనూష రెడ్డి

**గుమ్మడిదల, జులై 24 ( సిరి న్యూస్):** ఆయిల్ ఫామ్ పంట సాగు అన్ని రకాల భూములలో అనుకూలంగా ఉంటుందని పటాన్చెరు డివిజన్ ఉద్యానవన శాఖ అధికారి అనూష రెడ్డి రైతులకు సూచించారు. గురువారం పురపాలక సంఘం గుమ్మడిదల లోని రైతు వేదిక వద్ద రైతులకు పంటలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టా పాస్ పుస్తకాలు ఉన్న ప్రతి రైతు ఆయిల్ పామ్ పంటను సాగు చేసుకోవచ్చన్నారు. మీరు నిలువ లేని అన్ని రకాల భూములు ఈ పంటకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ పంట సాగు చేసిన నాలుగు సంవత్సరాల తర్వాత కాపుకు వస్తుందన్నారు. సంవత్సరానికి 8 నుండి 10 టన్నుల దిగుబడి వస్తుందని తెలిపారు. ఈ పంటను ప్రభుత్వం నిర్ణయించిన ధరకు గోద్రెజ్ ఆయిల్ ఫామ్ కంపెనీ వారు కొనుగోలు చేస్తారని రైతులకు తెలిపారు. పంట సాగు చేయాలనే రైతులు ఉద్యానవన శాఖ అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఉద్యానవన శాఖ నుండి టమాట, మిరప, వంకాయ నార్లను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల రైతులు పట్టా పాస్ పుస్తకాలతోపాటు ఆధార్ కార్డు జిరాక్స్,పాస్ పోర్ట్ సైజ్ ఫోటోతో దరఖాస్తు చేసుకుంటే నెల రోజుల తర్వాత విత్తనాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస రావు, మండల విస్తీర్ణ అధికారి నికిత, రైతులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో మేలు

- శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు
- మండల అధ్యక్షులు తట్టు నారాయణ



**జహీరాబాద్ జూలై 24 (సిరి న్యూస్) :** ఈ రోజు జహీరాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 9 మంది లబ్ధిదారులకు 12 చెక్కులను గాను ₹4,30,000 విలువ గల చెక్కులను క్యాంపు కార్యాలయంలో గౌరవ శాసనసభ్యులు శ్రీ కోనింటీ మాణిక్ రావు జహీరాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ మరియు ప్యాక్స్ చైర్మన్ మచ్చేందర్ గార్లతో కలిసి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఝూరసంఘం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహా గౌడ్,మాజీ ముగడంపల్లి సర్పంచ్ ఫోరమ్ మాజీ అధ్యక్షులు సురేష్,మండల బీసీ సెల్ అధ్యక్షులు అమిథ్ కుమార్ , ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాతోడ్,మాజీ సర్పంచ్ లు విజయ్, చిన్న రెడ్డి, జగదీష్, అబ్రహం,వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు సహీద్, పెంట రెడ్డి, చెంద్రకాంత్ రెడ్డి, పర్వేజ్ పటేల్, మాజీ ఎంపీటీసీ శంకర్ నాయకులు ,బస్వారాజ్, కె కిష్టయ్య, ప్రభాకర్, వీర్ శెట్టి, శ్రీనివాస్, రాజు, అభిషేక్ రెడ్డి, రాతోడ్ భీమ్ రావు నాయక్, లక్ష్మయ్య, అశోక్, ఇనాయత్ తదితరులు పాల్గొన్నారు.. ఈ సంధర్బంగా లబ్దిదారులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే మాణిక్ రావు గారికి జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ బిఆర్ఎస్ నాయకులకు ధన్యవాదలు తెలియజేశారు.

# సిగాచి బాధిత కార్మిక కుటుంబాలకు కోటి నష్టపరిహారం చెల్లించాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

**సంగారెడ్డి ప్రతినిధి, జులై 24 (సిరి న్యూస్):** సిగాచి పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి 25 రోజులు దాటినా నష్టపరిహారం ఒక్కొక్క కార్మిక కుటుంబాలకు కోటి రూపాయలు ప్రకటించి ఇప్పుడు 10 లక్షలు ఇచ్చి మిగతాది దశలవారీగా ఇస్తామనడం దారుణమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పాశమైలారం ఇండస్ట్రియల్ క్లస్టర్ కన్వీనర్ అతిమేల మాణిక్ అన్నారు. సిగాచి కార్మిక కుటుంబాలకు తక్షణమే పూర్తిస్థాయి నష్టపరియాలు మిర్చి ఆదుకోవాలని పతికా ప్రకటనలో అతిమేల మానిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఘోర ప్రమాదం జరిగి 54 మంది కార్మికులు మృతి చెంది ఇందులో ఇప్పటికీ ఎనిమిది మంది కార్మికులు ఆచూకీ దొరకని పరిస్థితి అని అన్నారు. ఆచూకీ దొరకని కార్మిక కుటుంబాలకు 15 లక్షలు ఇచ్చి వారిని స్వస్థలాలకు పంపించేశారు. డెడ్ బాడీ లు గుర్తించిన 46 మంది. అందులో 15 మంది బాధిత కుటుంబాలకు 10 లక్షలు ఇవ్వడం ప్రశ్నించారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మృతి చెందిన కుటుంబాలకు కోటి రూపాయలు గాయపడ్డ వారికి 10 లక్షల నష్టపరిహారం ప్రకటించారు. సెబికి యాజమాన్యం వ్రాసిన లేఖలో ఇదే విషయాన్ని తెలియజేసింది.. కానీ బాధిత కుటుంబాలకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం అందించడంలో అధికారులు యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు.. ఇంత పెద్ద ఘోర ఘటన నిర్లక్ష్యం వహించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు.. పరిశ్రమ యాజమాన్య మాస్తులు జప్తు చేయాలని, ఒకే విడుతలో బాధిత కుటుంబాలకు నష్టపరిహారం




ఇవ్వాలని సిగాచి యాజమాన్యం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# ప్రతి పాఠశాలలో గ్రంథాలయానికి పిరియడ్ కేటాయించాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు



**గుమ్మడిదల, జులై 24 ( సిరి న్యూస్) :** ప్రతి పాఠశాలలో గ్రంథాలయానికి రోజు ఒక పిరియడ్ కేటాయించాలని సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం గుమ్మడిదల పురపాలక సంఘంలోని బొంతపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుల సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఒక పిరియడ్ గ్రంథాలయానికి తప్పకుండా కేటాయించాలని సూచించారు. గ్రంథాలయాలలో ఉన్న పుస్తకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా ప్రతి విద్యార్థి యొక్క అటెండెన్స్ ను ఉదయం తప్పకుండా నమోదు చేయాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరము నుండి పదవ తరగతి విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు లేనందున వంద మార్కుల ప్రశ్నలకు జవాబులు రాయవలసి ఉంటుందని తెలిపారు. విద్యార్థులను వాటికి అనుగుణంగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ ఉన్నత పాఠశాలలో లిప్ ఆధారంగా విద్యార్థులకు విద్యాబోధన అందించి వాటి సామర్థ్యాలకు అనుగుణంగా తయారు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దోమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు.

# మా టీచర్ మాకే కావాలి



**నారాయణఖేడ్ జూలై 24 (సిరి న్యూస్) :** ప్రేమ ఆప్యాయతతో చేసిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుంటాయని ఈ సంఘటన నిరూపించింది. ఉపాధ్యాయుల అడ్జస్ట్మెంట్ లో భాగంగా ఓ ఉపాధ్యాయుడిని మరో పాఠశాలకు బదిలీ చేశారు. కాగా మా టీచర్ మాకే కావాలని ప్రధాన రహదారిపై చిన్నారులు ఆందోళన చేపట్టి కన్నీరు పెట్టుకున్న విచిత్ర సంఘటన నారాయణఖేడ్ నియోజకవర్గం నాగలిగిద్ద మండలం ముక్తాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో రమేష్ అనే ఉపాధ్యాయుడు ఏడాది క్రితం చేరాడు. అతను చేరిన సమయంలో పాఠశాలలో సంఖ్య అంతంత మాత్రమే ఉండేది. రమేష్ ప్రత్యేక చొరవతో 30 మంది విద్యార్థుల సంఖ్య నుండి 80 మంది విద్యార్థుల వరకు పెంచడం జరిగింది. ప్రైవేటు పాఠశాలలకు వెళ్లే వారిని సమదాయించి ప్రభుత్వ బడిలో చేర్పించారు. ఈ క్రమంలో ఉపాధ్యాయుల అడ్జస్ట్మెంట్ లో భాగంగా ఇటీవల రమేష్ ను మండలంలోని ఇరక్ పల్లికి బదిలీ చేశారు. ఈ క్రమంలో ఆందోళనకు గురైన చిన్నారులు, గ్రామస్తులు నారాయణఖేడ్ నాగలిగిద్ద ప్రధాన రహదారిపై గురువారం ఆందోళన చేపట్టారు. ధర్నా రాస్తారోకో చేశారు. తమ ఉపాధ్యాయుడు రమేష్ తమ పాఠశాలకే రావాలని ప్రధాన రహదారిపై విద్యార్థులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులు రమేష్ సార్ తమ పాఠశాలకు రావాలని రోదించారు. చిన్నారులు మూకుమ్మడిగా కన్నీరు పెట్టుకున్నారు. దీంతో అక్కడికి చేరుకున్న ఉపాధ్యాయుడు రమేష్, నా గలిగిద్ద పోలీసులు విద్యార్థులను శాంతింపజేసి అక్కడి నుండి పంపించి వేశారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.